
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
ఆదివారం 18 మే 2025



చికెన్ ధరలు	
లైవ్	147
డ్రెస్	213
స్కిన్‌లెస్	243
గుడ్డు డజన్	66

ఉష్ణోగ్రత	
గరిష్ఠం	39.0
కనిష్ఠం	23.0

అద్దెకు ఇల్లు కావాలని..

● కాళ్లుచేతులు కట్టేసి.. ● వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసుచోరీ ● నకిరేకల్‌లో ఘటన

ఇల్లు అద్దెకోసం వచ్చామని చెప్పి, ఓ వృద్ధురాలిపై దాడి చేశారు. ఆమె ఒంటిపై బంగారు గొలుసును కూడా అపహరించుకుపోయారు. నకిరేకల్‌లోని వీటీ కాలనీలో శనివారం ఈ ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పాల్గొనగా వృద్ధురాలు గాయపడింది. 6

బుద్ధవనం.. అసంపూర్ణం!

ప్రపంచ ప్రసిద్ధ బౌద్ధ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నాగార్జునసాగర్ వద్ద చేపట్టిన బుద్ధవనం ప్రాజెక్టు అసంపూర్ణంగా మిగిలింది. రెండు దశాబ్దాల క్రితం పునాదిరాయి వేసిన ఈ పథకం కింద ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలు, పనులతో పర్యాటక సందడి కనిపిస్తున్నా, ఇంకా కీలకమైన పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. నిధుల కొరతతో పాటు అంతర్జాతీయ బౌద్ధ సమాజం నుంచి అవసరమైన మేర మద్దతు, తోడ్పాడును కూడగట్టలేకపోవడంతో పెండింగ్ పనులకు మోక్షం కలగడం లేదు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)



నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం

- ప్రపంచ ప్రసిద్ధ ప్రాజెక్టు పనుల్లో జాప్యం
- రెండు దశాబ్దాల్లో సగం మేర పూర్తి
- ప్రాజెక్టు పూర్తయితే అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక క్షేత్రంగా విరాజిల్లే అవకాశం
- రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని సూచనలు

బుద్ధుని పుట్టుక నుంచి నిర్యాణం వరకు ప్రతీ ఘట్టాన్ని తెలియజేసేలా సాగర్‌లో స్మారక నిర్మాణాలు చేపట్టాలి. వనాలు నిర్మించడంతోపాటు బుద్ధిజం విశేషాలను తెలియజేసేలా ఏర్పాట్లు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ప్రాజెక్టుపై దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేసేందుకు చొరవ తీసుకోవాలని పలువురు బుద్ధిస్టులు కోరుతున్నారు.

కీలక నిర్మాణాలకు ముందుకు పడని అడుగు

ప్రపంచ ప్రసిద్ధ క్షేత్రంగా రూపొందించాలని భావిస్తున్న బుద్ధవనంలో బౌద్ధ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, ఇందుకోసం సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌ను ఆనుకుని ఉన్న సుమారు వంద ఎకరాల వరకు భూమిని ఇవ్వాలని నిర్ణయించారు. బౌద్ధ ప్రత్యేకతలు, ఆయుర్వేదం, కళలు, సంస్కృతి తదితర అన్ని అంశాలను ఇక్కడ బోధించాలని, అందుకు అవసరమైన రీతిలో యూనివర్సిటీని ప్రపంచ బౌద్ధ సంస్థలతో కలిసి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటివరకు పలు దేశాలకు చెందిన బుద్ధిస్టులు ఇక్కడకు వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప యూనివర్సిటీ ఏర్పాటులో కదలిక రాలేదు. రాష్ట్ర ప్రభుత్వమే ఇందుకోసం ప్రత్యేకంగా చర్యలు చేపడితే తప్ప యూనివర్సిటీ ఏర్పాటుకు ముందడుగు పడదని స్పష్టమవుతోంది. అదేవిధంగా ఇక్కడ నిర్మించతలపెట్టిన ఆసుపత్రి, త్రీస్టార్ హోటల్ తదితర నిర్మాణాలకు కూడా ఇంకా ఎలాంటి ప్రతిపాదనలు సిద్ధం కాలేదు. ప్రధానంగా ఇక్కడ ప్రస్తుతం ఆరు కాటేజీలు మాత్రమే ఉండటంతో ఇక్కడకు వచ్చే పర్యాటకులకు ఉండటానికి సరైన వసతి సదుపాయాలు లేని పరిస్థితి కొనసాగుతోంది. ఇక్కడ త్రీస్టార్ హోటల్ నిర్మిస్తే బౌద్ధ పర్యాటకులకు అనువుగా ఉంటుందనే సూచనలు వస్తున్నాయి. ఇందుకోసం ఇక్కడ 15 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించారు. రామచంద్రమిషన్ తరుపున ఈ హోటల్ నిర్మించడానికి కసరత్తు జరిగినా కార్యాచరణ అమలులోకి రాలేదు. బుద్ధవనం ప్రాజెక్టు వద్ద ప్రధాన రోడ్డుకు ఆనుకుని 16 దుకాణాలతో రూ.1.60 కోట్లతో నిర్మిస్తోన్న దుకాణ సముదాయం కూడా అసంపూర్తిగానే నిలిచింది. కాంట్రాక్టర్‌కు బిల్లులు పెండింగ్ ఉండటంతో పనులు ఆగినట్లు చెబుతున్నారు. బుద్ధవనంలో పైన పేర్కొన్న కీలకమైన పనులకు ప్రభుత్వం చొరవ తీసుకుని నిధులతో పాటు, ఆయా సంస్థలు వచ్చేలా కృషి చేస్తే బుద్ధవనం ఏర్పాటు లక్ష్యం నెరవేరుతుందనే అభిప్రాయాన్ని పలువురు బుద్ధిస్టులు వ్యక్తం చేశారు.

ప్రశాంతతకు నెలవుగా బుద్ధవనం..

నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఆనుకుని 270 ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన బుద్ధవనం ప్రాజెక్టు ప్రశాంతతకు కేంద్రంగా మారనుంది. బుద్ధుని జననం నుంచి నిర్యాణం వరకు ప్రతీ ఘట్టాన్ని ఇక్కడ...

- మిగతా 6వ పేజీలో...

ఇతర దేశాలకు భూములు కేటాయించినా ..

బౌద్ధమతం అవలంబించే శ్రీలంక, టిబెట్, అమెరికా, నేపాల్ తదితర దేశాలకు ఇక్కడ అయిదేసి ఎకరాల చొప్పున భూమి కేటాయించారు. ఆయా దేశాల బౌద్ధ సంస్థలు, పర్యాటక సంస్థలు తమ దేశాల్లోని బౌద్ధం విశేషాలను, ప్రత్యేకతలను ప్రతిబింబించే నిర్మాణాలు చేపట్టడం ద్వారా ఈ క్షేత్రానికి అంతర్జాతీయ ప్రాధాన్యం వస్తుందని భావించారు. ఆయాదేశాల ప్రతినిధులు ఈ ప్రాంతాన్ని సందర్శించి సంతోషం వ్యక్తం చేసినా తమ తరుపున ఇక్కడ నిర్మాణాలేవీ ఇంతవరకు చేపట్టలేదు. ఇందుకోసం ఆయా సంస్థలు, దేశాల ప్రతినిధులను ఇక్కడికి రప్పించేందుకు అవసరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సి ఉంది. వారితో సంప్రదింపులు జరపాల్సి ఉందని ఈ ప్రక్రియను తక్షణం చేపట్టి ముందుకెళితేనే ఆయా దేశాల తరుపున ఇక్కడ నిర్మాణాలు చేపడతారని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాల్సి ఉందని చెబుతున్నారు.

నాగార్జునసాగర్‌లో డిజిటల్ మ్యూజియం కోసం ప్రతిపాదించిన స్థలం



నల్లగొండను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



జనరేటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): నల్లగొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతానని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మునిసిపాలిటీలో 15వ ఫైనాన్స్, మునిసిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.106.10 లక్షలతో కొనుగోలు చేసి ఏర్పాటు చేసిన జనరేటర్, జేసీబీ, ల్యాడర్‌ను, అదేవిధంగా పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ క్లినిక్‌కు సంబంధించి వెల్స్ ఫార్గో అందజేసిన రోబోటిక్ జట్టింగ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్య లేకుండా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివా‌స్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మునిసిపాలిటీ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ మేడి రాములు, ఏఈ ప్రవీణ్‌భార్గవ్, నాయకులు సమద్, ఆలకుంట్ల మోహన్‌బాబు, కేసాని వేణుగోపాల్ రెడ్డి, గడిగ శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, అమీర్ పాల్గొన్నారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి

● జిల్లా పౌరసరఫరాల అధికారి హరీష్

కేతేపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): అకాలవర్షాలు కురిసే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి, కేతేపల్లి మండల ప్రత్యేక అధికారి జె.హరీష్ అన్నారు. కేతేపల్లి మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొత్తపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని ధాన్యం నిల్వలు, ఇప్పటి వరకు కొనుగోలు చేసి, రవాణా చేసిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో కొనుగోలు చేసి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. మిల్లుల నుంచి ట్రక్‌షీట్లు అందుబాటులోకి రాగానే బిల్లులు చేస్తే రైతుల ఖాతాల్లో డబ్బు జమ అవుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, ఎఫ్‌పీవో కేంద్రాల ద్వారా 5.07 మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం, 17,729 టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ధాన్యం విక్రయించిన రైతులకు రూ.903కోట్లు చెల్లించామని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఏవో బి.పురుషోత్తం, ఆర్ఐ రామచంద్రయ్య, నిర్వాహకులు ఉన్నారు.

ఆత్మహత్య పరిష్కారం కాదు

● బెటాలియన్ కమాండెంట్ వీరయ్య



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కమాండెంట్ వీరయ్య

నల్లగొండటౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): ఆత్మహత్య అనేది పరిష్కారం కాదని, ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందని 12వ బెటాలియన్ కమాండెంట్ కె.వీరయ్య అన్నారు. ఆత్మహత్యల నివారణపై అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లో తెలంగాణ పోలీస్‌శాఖ, ఆత్మహత్యల నివారణ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమస్య వచ్చినప్పుడు సమస్య గురించి బాధపడటం కన్నా సమస్యకి పరిష్కారాల గురించి ఆలోచించాలన్నారు. మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ అశోక్ పరికిపండ్ల మాట్లాడుతూ ఆత్మహత్యల వెనుక ఉన్న మానసిక, సామాజిక కారణాలు వాటికి పరిష్కార మార్గాలపై, ఇతర మానసిక నిపుణులు, సామాజిక కార్యకర్తలు మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, ఆత్మహత్యల నివారణ విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ జీవితం విలువైనదని గుర్తించేందుకు, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని అన్నారు. సమావేశంలో మానసిక వైద్య నిపుణులు, సామాజిక కార్యకర్తలు రామోజీరావు, శ్రీనివాసులు, సుజనారెడ్డి, శుభా, అసిస్టెంట్ కమాండెంట్ ఆంజనేయరెడ్డి, మెడికల్ ఆఫీసర్ షర్మిల దేవి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాదిగా నిరీక్షణ



వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గతేడాది వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో నీటి లభ్యత లేక చాలా ప్రాంతాల్లో పంటలు ఎండిపోగా.. కొందరు అసలు సాగే చేపట్టలేదు. ఈ ఏడాది అలాంటి ఇబ్బందులు రాకుండా రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటివరకు 14,300 దరఖాస్తులు విద్యుత్ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. అయితే వానాకాలం సీజన్ సమీపిస్తుండడంతో రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ టౌన్)

- విద్యుత్‌శాఖ వద్ద పెండింగ్‌లో 14,300 దరఖాస్తులు
- విద్యుత్ కనెక్షన్ కోసం రైతుల కష్టాలు
- గతేడాది జలాశయాల్లో నీరు లేక ఎండిన పంటలు
- సీజన్ సమీపిస్తుండడంతో రైతుల్లో మొదలైన ఆందోళన

వర్షాభావ పరిస్థితులతో గతేడాది రైతులు తీవ్రంగా నష్టపోయారు. జిల్లాలో సాగర్ ప్రాజెక్టు పై ఆధారపడి అధిక విస్తీర్ణం సాగవుతోంది. సాగర్ అడుగంటడంతో నీరు విడుదల చేయక రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురవక చెరువులు, కుంటలు కూడా నిండలేదు. ఈపరిస్థితుల్లో పంటలు నిలువునా ఎండిపోయాయి. కొంద రు రైతు లు నీటి విడుదల కోసం ఆందోళన చేపట్టినా ఫలితం లేదు. దీంతో ఈ ఏడాది ఎలాంటి పరిస్థితుల్లోనైనా సాగు చేయాలని సంకల్పించిన రైతులు విద్యుత్ మో టార్లు ఏర్పాటు చేస్తున్నారు. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లకోసం విద్యుత్ శాఖ వద్ద దరఖాస్తులు చేసుకుంటున్నారు.

వ్యవసాయ కనెక్షన్లకు పెరిగిన డిమాండ్

టీజీఎస్పీడీసీఎల్ నల్లగొండ సర్కిల్ పరిధిలో మొత్తం 8,09,414 విద్యుత్ కనెక్షన్లున్నాయి. ఇందులో 4,88,302 గృహవినియోగదారులు, 70,931 వాణిజ్య కనెక్షన్లు, 2,32,363 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. అయితే గత సంవత్సరం నుంచి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మరింత డిమాండ్ పెరిగింది. గత వానాకాలంలో 10వేల కనెక్షన్లు తీసుకున్నారు. నీరులేని పరిస్థితుల్లో పంటల సాగుకోసం బోర్లు, బావుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారు.

ప్రాధాన్య క్రమంలో సర్వీసులు విడుదల చేస్తున్నాం

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్న వారి లో అర్హులైన వారందరినీ గుర్తించి ప్రాధాన్య క్రమంలో కేటాయిస్తున్నాం. విద్యుత్ సరఫరాకు అనుకూలంగా ఉన్న కనెక్షన్లను వేగంగా పూర్తిచేస్తున్నాం. వానాకాలం పంటల సాగును దృష్టిలో పెట్టుకుని సాధ్యమైన మేరకు త్వరగా మంజూరు చేస్తున్నాం. అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర సామగ్రి సిద్ధంగా ఉంది. పెండింగ్‌లో ఉన్న కనెక్షన్లను త్వరగా పూర్తి చేసేలా దృష్టి సారిస్తున్నాం.

- వెంకటేశ్వర్లు, ఎస్ఈ, నల్లగొండ

అయితే ప్రస్తుత వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతుండడంతో కనెక్షన్లు ఇచ్చేందుకు విద్యుత్ శాఖ కూడా సిద్ధమవుతుంది.

కనెక్షన్ల కోసం తప్పని ఎదురుచూపులు

ఈవానాకాలంలో కూడా వర్షాలు కురుస్తాయో? లేదోననే అనుమానంతో చాలామంది రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఒకవైపు వ్యవసాయ సీజన్ ముంచుకొస్తున్నా, కొందరికి ఇంకా కనెక్షన్లు ఇవ్వలేదు. దీంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం ప్రాధాన్యతాక్రమంలో కనెక్షన్లు ఇస్తున్నామని చెబుతున్నారు. జిల్లాలో ఇంకా 14,300 విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. రైతులు కొంత నగదు చెల్లిస్తే మూడు స్తంభాలు, వైర్లు, కాసారం, ఇతర పరికరాలను సబ్సిడీపై ప్రభుత్వం అందజేస్తోంది. అయితే కనెక్షన్లు ఆలస్యం అవుతుండడంతో రైతుల్లో ఆందోళన..

- మిగతా 8వ పేజీలో...

శిక్షణను క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

● విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి ● కలెక్టర్ ఇలా త్రిపాఠి



జిల్లాకేంద్రంలో ఉపాధ్యాయుల శిక్షణను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): వృత్తి నైపుణ్యం మెరుగుపరిచేందుకు ఇస్తున్న శిక్షణను ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లాకేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి శనివారం ఆమె హాజరై మాట్లాడారు. శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు విడతల్లో ఈ నెలాఖరులోపు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. శిక్షణ పొందిన రీసోర్స్‌పర్సన్లు ఎంపిక చేసిన ప్రాంతంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఇంగ్లీషు, సోషల్ స్టడీస్ , బయోసైన్స్ , ఫిజికల్ సైన్స్ తెలుగు సబ్జెక్టులపై సెయింట్ ఆల్ఫోన్సెస్‌లో శిక్షణ నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, కోర్స్ డైరెక్టర్లు నల్లగొండ, నకిరేకల్, చిట్యాల ఎంఈవోలు అరుంధతి, నాగయ్య, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు సకాంలో అందించాలి

రైతులకు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్ రైతు వేదికలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. విత్తనాల విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవద్దని, పారదర్శకత పాటించాలని సూచించారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు నాణ్యమైన విత్తనాలు అందించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. దుకాణాల ముందు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి విత్తనాలను అమ్మేవారిని ప్రోత్సహించవద్దని అన్నారు. విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించడం వల్ల శాస్త్రీయ పద్ధతిలో, పారదర్శకంగా రైతులు విత్తనాలు పొందేందుకు అవకాశం ఉం టుందని పేర్కొన్నారు. వ్యవసాయ, ఇరిగేషన్, అనుబంధ శాఖలు, డీలర్ల సహకారంతో ఈ వానాకాలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యాన్ని పండించిన రెండవ జిల్లాగా నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం వంద మంది విత్తన డీలర్లకు కలెక్టర్ యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.శ్రవణ్ కుమార్, కోరమండల్ ఎరువుల కంపెనీ సీజీఎం వెంకటేశ్వర్లు, విత్తన డీలర్ల సంఘం అధ్యక్షుడు జిల్లా నాగేశ్వరరావు, డీలర్లు రామ్మూర్తి, రవి, రాజేందర్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలి

● కలెక్టర్‌కు ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ వినతి

నల్లగొండటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ కోరారు. శనివారం కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఆమె ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం కోర్టు ఎదురుగా ఉన్న స్థలాన్ని కేటాయించాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, చలపతిరావు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, చిత్రంలో నల్లగొండ మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

మిర్యాలగూడ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

● మునిసిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా



మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం ఎదుట శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించాల్సిన ఉన్నతాధికారులు బాధ్యత మరచి వ్యవహరించడం సరికాదన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరికీ సేవలందించాల్సిన మునిసిపల్ అధికారులు పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ బంటు సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రక్షాళన పేరుతో పౌరసేవలకు ఆటంకం కలిగిస్తున్నారని, సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు. కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న టూటౌన్ పోలీసులు కార్యాలయ గేటు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు చిలుకూరి శ్యాం, సజ్జల నాగిరెడ్డి, బంటు గిరి, చిల్లంచర్ల అభి, నక్క రవిబాబు, పెదబోయిన వెంకటరమణ, మూల రాజిరెడ్డి, మోదాల అశోక్, బొట్టు సోములు, నక్క శ్రీను, నల్ల రమేష్, నాగరాజు, లక్ష్మారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

నల్లగొండ టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను ఈ నెల 22 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు రెండవ సంవత్సరం పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకొని పరీక్షలకు హాజరుకావాలని ఆయన కోరారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుంచి 6వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు డీఐఈవో పేర్కొన్నారు.

వేగమే ఆయుధం.. ప్రాణమే ఫణం



సండే స్పెషల్ SUNDAY SPECIAL

- అంబులెన్స్‌ డ్రైవర్ల జీవితం నిత్యం ప్రమాదాలతో సహవాసం
- ఆపత్కాల ఆపద్బాంధవులు

రోడ్డు ప్రమాద బాధితులకు 'గోల్డెన్‌ అవర్‌'(ప్రమాదం జరిగిన మొదటి గంట సమయం) ఎంతో ముఖ్యం. క్షతగాత్రులకు సకాలంలో వైద్యచికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి వారిని రక్షించొచ్చు. అంతటి ప్రాధాన్యం కలిగిన సమయంలో వైద్యశాలకు చేరాలంటే అంబులెన్స్‌ వాహనం ఒక్కటే శరణ్యం. ఇందులో ఉండే వైద్య పరికరాలతో కొద్దిసేపు ప్రాణాపాయం నుంచి రక్షించుకునే అవకాశం ఉంటుంది. అందుకోసం అంబులెన్స్‌ డ్రైవర్లకు ఎంతో నైపుణ్యత, ఓపిక ఉండాలి. వేగంగా వాహనాన్ని నడుపుతూ తనను నమ్ముకుని ఉన్న వారికి సకాలంలో వైద్య చికిత్స అందించే అంబులెన్స్‌ డ్రైవర్ల జీవనం సాహసోపేతమే. రోగిని గోల్డెన్‌ అవర్‌లో ఆసుపత్రికి చేర్చే ప్రయత్నంలో వాహనాన్ని వేగంగా నడుపుతూ వారు కూడా తమ ప్రాణాలను పెడుతుంటారు. అలాంటి ఉత్కంఠ పరిస్థితుల మధ్య పనిచేసే అంబులెన్స్‌ డ్రైవర్లుగా జీవిత అనుభవాలు..అనుభూతిని వారి మాటల్లోనే తెలుసుకుందాం....

- (ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

అన్ని వాహనాల డ్రైవర్లలా అంబులెన్స్‌ను నడిపే డ్రైవర్లు ఉంటే కుదరదు. మానవతా దృక్పథం ఉండాలి. బాధితులతో రక్త సంబంధం లేకున్నా బంధువుల్లా మెలిగే గుణం ఉండాలి. ఎంతో నైపుణ్యం, చాకచక్యం ప్రదర్శిస్తే తప్ప వాహనం నడపలేరు. బస్సు లేదా లారీనో లేదా కారు లాంటి వాహనాలను నడిపే డ్రైవర్ల మాదిరిగా అంబులెన్స్‌ నడిపే డ్రైవర్‌కు ఒక్క ఏకాగ్రత ఉంటే సరిపోదు. అంబులెన్స్‌లో ఉన్న రోగి ఆరోగ్య భౌతిక పరిస్థితి, రోగి వెంట వచ్చే సహాయకులు పడే ఆర్ద్రతను, ఆందోళనను అర్థం చేసుకునే మానసిక ధైర్యం మెండుగా ఉండాలి. రోగికి అవసరాన్ని బట్టి టెక్నీషియన్‌గా,వైద్యులుగా ప్రథమ చికిత్స చేయాల్సి వస్తుం ది. అంబులెన్స్‌లు సంచార సంజీవనిలైతే ఆ అంబులెన్స్‌ ఆపదలో ఆదుకునే దేవుడిగా బాధితులు భావిస్తుంటారు.

సిద్ధం చేసుకుంటారిలా..

ఆసుపత్రి నుంచి రోగులను మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతానికి తరలించేందుకు అంబులెన్స్‌ను అన్నివిధాలా సిద్ధం చేసుకుంటారు. సైరన్‌ మోగిం చి చూస్తారు. టైర్లలో గాలిని, వాహనాల లైట్ల ను, కూలెంట్‌ ఆయిల్‌ను పరీక్షించుకుంటారు. రోగికి అవసరమైతే శ్వాస అందించడానికి అంబులెన్స్‌లలో ఉండే సిలిండర్‌లలో ఆక్సిజన్‌ను చెక్‌ చేసుకుంటారు. కనీసం 100 కిలోమీటర్లు ప్రయాణించేలా ట్యాంకుల్లో ఇంధనాన్ని నింపుకొని ఉంటారు. రోగి పరిస్థితిని బట్టి అంబులెన్స్‌ మోడల్‌ను ఉపయోగిస్తారు. వెంటిలేషన్‌ పెట్టాల్సి వస్తే టెక్నీషియన్‌ను ఆసుపత్రి వర్గాలు పంపుతాయి. లేదా నైపుణ్యం శిక్షణ కలిగిన ప్రైవేటు టెక్నీషియన్‌ను రోగి తరపు వారి అంగీకారాన్ని బట్టి ఏర్పాటుచేస్తారు.



కరోనాలో అంతిమ సంస్కారం చేశా



కరోనా సమయంలో హాలియాకు చెందిన ఓ వ్యక్తి చనిపోతే మృతదేహాన్ని అంబులెన్స్‌లో తరలించి నేనే అంతిమ సంస్కారాలు నిర్వహించా. చనిపోయిన ఆ వ్యక్తికి సంబంధించిన కుటుంబ సభ్యులు అమెరికాలో ఉంటే వారికి వీడియో కాల్‌ చేసి చూపించా. అది అంబులెన్స్‌ డ్రైవర్‌గా నా జీవితంలో గుర్తుండిపోయే సంఘటన. ఇదే కాదు అంబులెన్స్‌ డ్రైవర్‌గా గాయపడిన వ్యక్తులనే కాదు ఒక్కోసారి ప్రమాదాల్లో నుజ్జయిన మాంసపు ముద్దలను కూడా తీసుకుని మార్చురీకి చేర్చా. అంబులెన్స్‌ డ్రైవర్‌గా ఈ రంగంలోకి వచ్చిన తొలిరోజుల్లో ఉరివేసుకున్న బాధితులు, అగ్ని ప్రమాదాలు, పేలుళ్ల ఘటనలో గాయపడిన వారిని అంబులెన్స్‌లో తరలించేందుకు జడుసుకున్నా. ఇంట్లో వాళ్లకు చెప్పినప్పుడు నా భయం చూసి ఈ వృత్తి మానుకోమని చెప్పేవారు. కానీ క్రమంగా అలవాటైపోయింది. మా సేవల ద్వారా కొందరైనా బతికి బయటపడుతుంటే ఎంతో తృప్తిగా భావిస్తున్నాం.

- మస్తాన్‌, అంబులెన్స్‌ డ్రైవర్‌

ఎవరైనా చనిపోతే బాధేస్తుంది



సుమారు 12 ఏళ్లుగా అంబులెన్స్‌ డ్రైవర్‌గా ఉన్నా. రోడ్డు ప్రమాదాల్లో లేక ఇతర అత్యవసర వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి చేర్చిన బాధితుల్లో ఎవరైనా చనిపోతే ఆ రోజంతా బాధగా ఉంటుంది. అదే గోల్డన్‌ అవర్‌లో ఆసుపత్రికి చేర్చి వారిని ప్రాణాపాయం నుంచి కాపాడితే బాధిత కుటుంబ సభ్యుల నుంచి వచ్చే స్పందన మాకు ఎంతో సంతోషాన్నిస్తుంది. అంబులెన్స్‌ నడిపే సమయంలో ఒక్కోసారి డ్రైవర్‌గానే కాకుండా అత్యవసరంగా ప్రథమ చికిత్స కూడా చేయాల్సి ఉంటుంది. రోగిని మెరుగైన వైద్యం కోసం పెద్దాసుపత్రికి తరలించే సమయంలోనే అతడికి చికిత్స అందించిన డాక్టర్ల బృందం మాకు కొన్ని సూచనలు చేస్తుంది. అవసరమైతే దారి మధ్యలో రోగి పరిస్థితి బట్టి వైద్యులు సూచించిన మేరకు వారు సిద్ధం చేసి ఇచ్చిన ఇంజక్షన్‌లను ఇస్తాం. ఇతర రాష్ట్రాలు, దూర ప్రాంతాలకు వెళ్తే తోడుగా ఇంకో డ్రైవర్‌ను సహాయంగా తీసుకెళ్తాం.

- దేశగాని వెంకన్న, అంబులెన్స్‌ డ్రైవర్‌

ప్రమాదం నుంచి బయటపడ్డా



రోగి ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో మేమూ ఒక్కోసారి ప్రమాదాలను ఎదుర్కుంటాం. నా పన్నెండేళ్ల సర్వీస్‌లో ఓసారి తమిళనాడులో ప్రమాదానికి గురై ప్రాణాపాయం నుంచి బయటపడ్డా. సైరన్‌ వేసుకుని సుమారు 120 కిలోమీటర్ల వేగంతో ఓ రోగిని తరలించే సమయంలో నేను నడుపుతున్న అంబులెన్స్‌ ప్రమాదానికి గురైంది. కానీ ఎందరో క్షతగాత్రులను ఆసుపత్రికి సకాలంలో చేర్చిన పుణ్యమే నన్ను కాపాడిందనుకున్న. రోగుల బంధువులు అంబులెన్స్‌లో కూర్చుని ఏడుస్తుంటే మా మనసు గాయపడుతున్నా వారికి మనోధైర్యాన్నిస్తూ ముందుకు సాగుతాం. ఒక్కోసారి చనిపోయిన వ్యక్తితో అంబులెన్స్‌లో రావటానికి కొందరు ధైర్యం చేయరు. అలాంటపుడు మేమే శవాన్ని అంబులెన్స్‌లో తీసుకువస్తాం. ఆ సమయంలో ఆకలి కూడా వేయదు.

- ఏర్పుల ఉపేందర్‌, అంబులెన్స్‌ డ్రైవర్‌

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

యాదగిరిగుట్ట, మే 17(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రంలో శనివారం శాస్త్రోక్తంగా నిత్య పూజలు నిర్వహించారు. స్వయంభువులను, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను పంచామృతాలతో అభిషేకించి, తులసీదళాలతో అర్చించారు. ప్రాకార మండపంలో సుదర్శన హోమం, నిత్యకల్యాణోత్సవం వైభవంగా చేపట్టారు. అలాగే అష్టభుజి ప్రాకారమండపంలో స్వామి అమ్మవార్లను వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విష్వక్సేనుడి తొలిపూజలతో నిత్యతిరుకల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో చేపట్టారు. సాయంత్రం ప్రధానాలయ ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు సాయంత్రం అలంకార వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో నిత్యకైంకర్యాలు నిర్వహించిన అర్చకులు సాయంత్రం వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.42,32,003 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్‌.వెంకట్రావ్‌ తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఇష్టదైవాలను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉభయ (ప్రత్యేక, దర్శన)క్యూలైన్లల్లో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ నెలకొనగా ఉక్కపోతతో తడిసిపోయారు. అదేవిధంగా కొండపైకి భక్తులను తరలించేందుకు తగినన్ని ఆర్టీసీ బస్సులు లేక బస్టాండ్‌ ప్రాంగణంలో మహిళలు, చంటిపిల్లల తల్లులు, వృద్ధులు రద్దీతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



యాదగిరికొండపై కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు, తూర్పురాజగోపురం వద్ద క్యూలైన్‌లో భక్తులు



క్యూలైన్లలోని భక్తులతో మాట్లాడుతున్న ఈవో వెంకట్రావ్‌

పర్యటించి...పరిశీలించి

స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు కలిగే అసౌకర్యాలను స్వయంగా దేవాదాయ శాఖ డైరెక్టర్‌, ఈవో వెంకట్రావ్‌ ఆధ్యాత్మిక వాడల్లో పరిశీలిస్తూ తెలుసుకున్నారు. క్యూలైన్లు, సత్యదేవుడి వ్రత మండపాల్లో పర్యటిస్తూ స్వామివారి ఊరేగింపుతో పాల్గొన్నారు. దర్శన వసతులు, క్యూకాంప్లెక్స్‌, క్యూలైన్లల్లో ఎంతసమయం వేచి ఉన్నారు ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా, తదితర విషయాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. కొండకింద సత్యదేవుడి వ్రతమండపంలో ప్రస్తుతం భక్తులు అందజేస్తున్న ప్రసాదం(రవ్వ, చక్కెర)తో పాటు ఇక నుంచి స్వామివారి శేష(శెల్ల, కనుము)వస్త్రాన్ని ఇవ్వాలని ఆదేశించారు.

గద్దర్‌ ఫిలిం అవార్డు జ్యూరీ సభ్యుడిగా మధు



వాకిట మధు

మిర్యాలగూడ, మే 17 (ఆంధ్రజ్యోతి) : గద్దర్‌ ఫిలిం అవార్డు జ్యూరీ సభ్యుడిగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన వాకిట మధుకు అవకాశం దక్కింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న గద్దర్‌(పూర్వం నంది) ఫిలిం అవార్డ్స్‌-2025 కమిటీలో జ్యూరీ సభ్యుడిగా సీనియర్‌ జర్నలిస్ట్‌ మిర్యాలగూడ వాసి మధును ప్రభుత్వం నియమించింది. గతంలో రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్‌గా పనిచేసి పదవీవిరమణ పొందిన ఆయన రాష్ట్ర ఫిలిం సెన్సార్‌ బోర్డు సభ్యుడిగా కూడా పనిచేశారు. మిర్యాలగూడ డివిజన్‌లో 1979 వరకు దినపత్రికలో విలేకరిగా పనిచేసిన ఆయన హైదరాబాద్‌ వివిధ హోదాల్లో పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ చలనచిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్‌గా పనిచేసి రిటైర్డ్‌ అయ్యారు. ఫ్రీలాన్స్‌ జర్నలిస్ట్‌గా పనిచేస్తున్నారు. మధు ఎంపికపై మిర్యాలగూడ జర్నలిస్టులు హర్షం ప్రకటించారు.

స్వయం ఉపాధి కోర్సుల్లో 50 శాతం రాయితీతో శిక్షణ

నల్లగొండ టౌన్‌, మే 17 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్రంలోని సెట్విన్‌ సాంకేతిక శిక్షణ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ కోసం విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీతో ఈ నెల చివరి వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సెట్విన్‌ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్‌ ఎం.సరిత ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్‌, ఫ్యాషన్‌ డిజైనింగ్‌, బ్యూటీషియన్‌, కంప్యూటర్‌ కోర్సులు, ఎలక్ట్రీషియన్‌, ప్లంబర్‌, డీజిల్‌ మెకానిక్‌. ఆటోక్యాడ్‌, ఈ వెహికల్‌, రిఫ్రిజిరేటర్‌, ఎయిర్‌ కండీషనింగ్‌, సెల్‌ఫోన్‌ రిపేరింగ్‌లలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కోర్సులను బట్టి మూడు నెలల నుంచి ఏడాది పాటు శిక్షణ ఉంటుందన్నారు. పూర్తివివరాలకు9705041789 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అద్దెకు ఇల్లు కావాలని వచ్చి దాడి

- కాళ్లూచేతులు కట్టేసి.. ● వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసుచోరీ

నకిరేకల్‌, మే 17 (ఆంధ్రజ్యోతి) : ఇల్లు అద్దె కోసం వచ్చామని మాటల్లో పెట్టి మంచినీరు కావాలని అడగడంతో తెచ్చేందుకు వెనుతిరిగిన వృద్ధురాలిపై దాడి చేసి బంగారు గొలుసు అపహరించారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నకిరేకల్‌లోని వీటీ కాలనీలో శనివారం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పాల్గొనగా వృద్ధురాలు గాయపడింది. సీఐ రాజశేఖర్‌, ఎస్‌ఐ లచ్చిరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నకిరేకల్‌ పట్టణంలోని వీటికాలనీలో నివాసముంటున్న నాగులవంచ లక్ష్మి ఇంటికి ఇద్దరు వ్యక్తులు శనివారం వచ్చారు. రూములు అద్దెకు కావాలంటూ మాటలు కలుపుతూ కొంచె మంచినీళ్ల కావాలని అడిగారు. దీంతో ఆమె ఇంట్లోకి వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు వృద్దురాలి కాళ్ల చెతులు కట్టేసి ఆమె నోట్లో గుడ్డలు కుక్కి మొహంపై పిడుగుద్దులతో దాడి చేయడంతో స్పృహ కోల్పోయింది. దీంతో ఆమె మెడలోని 4 తులాల బంగారు గొలుసును చోరీ చేసి పరారయ్యారు. 10 నిమిషాల తర్వాత స్పృహ నుంచి కోలుకున్న వృద్ధురాలు కుటుంబసభ్యులకు ఫోన్‌ చేసి చెప్పడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. లక్ష్మమ్మ కుమారుడు నాగులవంచ వెంకటేశ్వర్‌రావు స్థానిక పోలీసులకు సమాచారమివ్వడంతో నకిరేకల్‌ పోలీసులు, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి చుట్టుపక్కల ఇళ్లలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. వృద్ధురాలిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా లక్ష్మమ్మను ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. దొంగలను 24 గంటల్లోగా పట్టుకోవాలని ఆయన పోలీసులను ఆదేశించారు.



గాయపడ్డ లక్ష్మమ్మ, ఆమెను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



అశోక్‌(ఫైల్‌ఫొటో)

రాజాపేట, మే 17 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన గుంటి అశోక్‌(43) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఎస్‌ఐ అనిల్‌కుమార్‌ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చల్లూరు గ్రామానికి చెందిన గుంటి అశోక్‌ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొద్ది రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నెల 9న తన వ్యవసాయ బావి వద్ద క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అపకస్మారక స్థితిలోని ఆయన్ను చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య మాధవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ అనిల్‌కుమార్‌ తెలిపారు.

వడదెబ్బతో వృద్ధుడు ...

మోత్కూరు, మే 17 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన ఉప్పల రామచంద్రయ్య (67) వడదెబ్బతో మృతి చెందాడు. ఎండవేడిమికి అనారోగ్యానికి గురై నాలుగురోజులుగా హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం నాలుగు రోజుల క్రితం రామచంద్రయ్య ఎండలో బయటికి వెళ్లి వచ్చాడు. తనకు ఎలా అవుతుందంటూ మంచినీరు తాగి అస్వస్థతకు గురయ్యాడు. అతడిని హైద్రాబాదులో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్సపొందుతూ మృతి చెందాడు. శనివారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. రామచంద్రయ్యకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. రామచంద్రయ్య భౌతికకాయంపై మోత్కూరు పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ డాక్టర్‌ కోక బిక్షం పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు వల్లందాసు వెంకటయ్య, కుమ్మరికుంట్ల శేఖర్‌రెడ్డి, చుక్క వెంకటయ్య, బర్రె శంకరయ్య, ఉప్పల యాదయ్య, నిమ్మల సత్యనారాయణ, చుక్క కృష్ణ ఆయన వెంట ఉన్నారు.

గుట్ట లాడ్జిలో అనుమానాస్పదంగా మహిళ



మహిళ మృతదేహం

యాదగిరిగుట్ట రూరల్‌, మే 17 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రైవేట్‌ లాడ్జిలో మహిళ అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని మృతి చెందింది. శనివారం ఎస్‌ఐ అనిల్‌ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ప్రైవేట్‌ లాడ్జీలో ఈ నెల 16న మధ్యాహ్నం 12గంటలకు మహిళ, మరో వ్యక్తి భార్యాభర్తలమని గదిని అద్దెకు తీసుకున్నారు. రాత్రి గదిలో బస చేసి ఉదయం 5-40 గంటల ప్రాంతంలో మహిళ వెంటవచ్చిన వ్యక్తి గది నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఆ వ్యక్తి ఎంతకు తిరిగి రాకపోయే సరికి లాడ్జి నిర్వాహకులు భరత్‌ గదిని తెరిచిచూశారు. మహిళా ఫ్యాన్‌కు ఉరివేసుకొని కనిపించడంతో స్థానిక పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి పోలీసులు పరిశీలించారు. లాడ్జి నిర్వహకుడు భరత్‌ ఫిర్యాదుమేరకు సీఐ భాస్కర్‌ పర్యవేక్షణలో అనుమానాస్పద స్థితిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు. మహిళది హత్య, ఆత్మహత్య అనేది తేలాల్సి ఉంది.

మధుసూదన్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు

మునుగోడురూరల్‌, మే 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి సమీప బంధువు వెదిరె మధుసూదన్‌రెడ్డికి శనివారం కన్నీటివీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లో శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా శనివారం ఆయన స్వగ్రామమైన నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కొంపెల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రకు గ్రామస్థులు, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తరలివచ్చారు. అంతమ సంస్కారాలు పూర్తయ్యే వరకు వెన్నంటే ఉండి కన్నీటి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో చండూరు మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ దోటి నారాయణ, తహసీల్దార్‌ నేలపట్ల నరేష్‌, ఎంపీడీవో విజయభాస్కర్‌, కాంగ్రెస్‌ రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్‌, కాంగ్రెస్‌ ఎస్సీ సెల్‌ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి, జిల్లా నాయకులు వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, పట్టికోటి శేఖర్‌, యువజన కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పాల్వాయి జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ డీసీఎంహెచ్‌ చైర్మన్‌ మేకల రామస్వామి, నన్నూరు విష్ణువర్థన్‌ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్‌, మాజీ ఎంపీపీలు కర్నాటి స్వామియాదవ్‌, మేడి నాగలక్ష్మి యాదయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు చాపల మారయ్య, పారిజాత లింగయ్య, జాల వెంకన్నయాదవ్‌, అనంతరెడ్డి, మిర్యాల వెంకన్న, సురిగి చలపతి, గుర్ల రామచంద్రం, తాటికొండ సైదులు, బోయపర్తి లింగయ్య, సీపీఐ జిల్లా నాయకులు బొల్గురి నరసింహ, మండల కార్యదర్శి చాపల శ్రీను ఉన్నారు.



మధుసూదన్‌రెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డీసీసీబీ చైర్మన్‌ కుంభం శ్రీనివాసరెడ్డి

పలువురి సంతాపం

మధుసూదన్‌రెడ్డి భౌతికాయానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌, డీసీసీబీ చైర్మన్‌ కుంభం శ్రీనివాస్‌రెడ్డితో పాటు సీఎం అత్తామామలు సూదిని పద్మారెడ్డి, పారిజాత దంపతులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు వెదిరె పూలమ్మ ఫౌండేషన్‌ చైర్మన్‌ వెదిరె మెగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజేందర్‌రెడ్డిలను వారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మదర్‌ డెయిరీ మూయించాలని అధికార పార్టీ కుట్ర

- మదర్‌ డెయిరీ డైరెక్టర్‌ లక్ష్మీనర్సింహారెడ్డి

మోత్కూరు, మే 17 (ఆంధ్రజ్యోతి): మదర్‌ డెయిరీని మూయించాలని అధికార పార్టీ పెద్దలు కుట్ర చేస్తున్నారని మదర్‌ డెయిరీ డైరెక్టర్‌ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి ఆరోపించారు.యాదాద్రి భువన గిరి జిల్లా మోత్కూరులో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడారు. 40వేల మంది పాడి రైతులు, 500మంది ఉద్యోగులు కలిగిన మదర్‌ డెయిరీ పాడి రైతుల పాలకు గిట్టుబాటు ధర ఇవ్వడంతో పాటు వారి సంక్షేమంకోసం పనిచేస్తోందన్నారు. కేసీఆర్‌ ప్రభుత్వంలో లీటరు రూ.4 చొప్పున బోనస్‌ ఇచ్చేవారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు బోనస్‌ ఇవ్వలేదని విమర్శించారు. జిల్లాలోని దేవాలయాలకు 30ఏళ్లుగా జరుగుతున్న మదర్‌ డెయిరీ నెయ్యి సరఫరాను నిలిపి వేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. జిల్లాలో మదర్‌ డెయిరీ ద్వారా జరుగుతున్న 12 వేల లీటర్ల పాల విక్రయాలను విజయ డెయిరీ లాగేసుకుందన్నారు. యాదాద్రి దేవాలయానికి ఆర్డర్‌ లేకుండా తాత్కాలికంగా నెయ్యి సరఫరా చేస్తున్నప్పటికీ చెర్వుగట్టు, వేములకొండ ఆలయాలకు జరిగే నెయ్యి సరఫరాను నిలిపివేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మదర్‌డెయిరీని ఆదుకోకుంటే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీస్తామని ఆయన హెచ్చరించారు.

బుద్ధవనం.. అసంపూర్ణం!

(5వ పేజీ తరువాయి)

వనాల రూపంలో, స్మారక స్థూపాల రూపంలో, నిర్మాణాల రూపంలో ఏర్పాటు చేస్తున్నారు. 2016లో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ఇప్పటివరకు ఎంట్రన్స్‌ ప్లాజా, ఫుడ్‌ కోర్టులు, ఆరు కాటేజీలు, బుద్ధ జీవితవనం, జాతకవనం, ధ్యానవనం, స్థూపవనం, మహాస్థూపం నిర్మాణాలు పూర్తయ్యాయి. 21మీటర్ల ఎత్తు, 42మీటర్ల వ్యాసంతో మహాస్థూపాన్ని నిర్మించారు. బుద్ధుని అష్టాంగమార్గాలకు గుర్తుగా దీంట్లో ఎనిమిది భాగాలు ఏర్పాటు చేశారు. ఇందులోనే మ్యూజియం, ఆడిటోరియం, లైబ్రరీ ఉన్నాయి. స్థూపం డ్రమ్‌, డోమ్‌ భాగాలపై క్లిష్టమైన శిల్పాలు చెక్కారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఉండే 13 రకాల బౌద్ధ స్థూపాలను ఇక్కడ కూడా ఏర్పాటు చేశారు. వీటికోసం దాదాపుగా రూ.85 కోట్ల నిధులు వెచ్చించారు. ప్రస్తుతం రూ.25కోట్ల అంచనావ్యయంతో డిజిటల్‌ ఎక్స్‌పీరియన్స్‌ సెంటర్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో డిజిటల్‌ లైబ్రరీ, మ్యూజియం ఏర్పాటు చేస్తారు. బుద్ధునికి సంబంధించిన 2500 పైచిలుకు జీవిత చిత్రాలను డిజిటలైజ్‌ చేసి ఇక్కడ పర్యాటకులకు ప్రదర్శిస్తారు. ప్రస్తుతం నిర్మించిన వనాలు, స్థూపాలు, మహాస్థూపంతో పర్యాటకులు వస్తున్నా ఇంకా కీలకమైన నిర్మాణాలు జరగకపోవడం, వచ్చే పర్యాటకులు ఉండేందుకు అవసరమైన వనరులు, సదుపాయాల కల్పనకు శాశ్వత ఏర్పాట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని, ఇక్కడ పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని, ప్రత్యేకదృష్టితో ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని బుద్ధిస్టులు పలువురు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

పాక్‌కు సైనిక రహస్యాలు

(మొదటి పేజీ తరువాయి)



జ్యోతి మల్హోత్రా

అక్కడి ఎలక్ట్రానిక్ సెన్సార్లను చిత్రీకరించి వాట్సాప్, టెలిగ్రామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లకు చేరవేసిందని పేర్కొన్నారు. ఈ కేసులో జ్యోతి మల్హోత్రాని శనివారం అరెస్టు చేయగా న్యాయస్థానం ఐదు రోజుల రిమాండ్ విధించింది.

ఇలా పట్టేశారు...

చిత్రీకరించిన సైనికపరంగా సున్నితమైన వీడియోల ఫుటేజీ మొత్తాన్ని ఆమె వెంటనే పాక్ హై కమిషన్ కార్యాలయం నుంచి భారత్ బహిష్కరించిన ఉద్యోగి అహ్‌సాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్ నంబరుకు పంపిస్తోందని హరియాణా-పంజాబ్ సైబర్ సెల్ పోలీసులు గుర్తించారు. పోలీసులు అరెస్టు చేసిన మరో ఐదుగురి వద్దా ఆ నెంబరును గుర్తించారు. 'ఆపరేషన్ గోస్ట్ సిమ్' పేరిట చేసిన పరిశోధనలో వీరందరిని గుర్తించి అధికారిక రహస్యాలు అక్రమంగా చేరవేసిన కేసులో అరెస్టు చేశారు.

ఇఫ్తార్ విందులో...

మల్హోత్రా గత ఏడాది మార్చిలో పోస్ట్ చేసిన ఓ వీడియోలో ఢిల్లీలోని పాక్ హై కమిషన్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం కనిపిస్తోంది. ఇందులో అక్కడి ఏర్పాట్లను ఆమె ఎంతో మెచ్చుకున్నారు. పాకిస్థాన్ మరెన్నోసార్లు వెళ్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పాక్ హై కమిషన్ ఉద్యోగి డానిష్‌తో సంభాషిస్తూ ఆమె ఆ వీడియోలో కనిపించారు. గతంలో తాము కలుసుకున్న సందర్భాలనూ ప్రస్తావించారు. అతడి భార్యతోనూ చనువుగా మాట్లాడారు. సాధారణ పరిచయాన్ని మించిన సన్నిహితత్వం వారి మధ్య కనిపించింది. కాగా జ్యోతి మల్హోత్రాతో పాటు మరో ఇద్దరు మహిళలు, ముగ్గురు యువకులను హరియాణా పోలీసులు ఈ కేసులో అరెస్టు చేశారు. వీరి నెట్‌వర్క్ హరియాణా, పంజాబ్ రాష్ట్రాలతోపాటు ఉత్తర భారతమంతా విస్తరించినట్లు భావిస్తున్నారు. 'ట్రావెల్ విత్ జో' పేరిట యూట్యూబ్ చానల్ నడుపుతోన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్థాన్‌కు వెళ్లింది. ఆ సమయంలో ఢిల్లీలోని పాకిస్థాన్ హై కమిషన్ కార్యాలయంలో పనిచేసే డానిష్ ఆమెకు పరిచయమయ్యాడు. ఇతడు జ్యోతికి పలువురు పాకిస్థాన్ ఏజెంట్లను పరిచయం చేశాడు. వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్‌ల ద్వారా జ్యోతి వారితో టచ్‌లో ఉంది. షకీర్ అలియాస్ రాణా షహబాజ్ అనే పాక్ ఏజెంట్ వారిలో ఒకడు. అతడి నంబరును జాట్ రణ్‌ధావా పేరుతో జ్యోతి సేవ్ చేసుకుంది. సామాజిక మాధ్యమాల్లో పాక్ గురించి మంచిగా ప్రచారం చేసేందుకు ఈమెను ఉపయోగించుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఒక పాక్ ఏజెంట్‌కు బాగా దగ్గరయిన జ్యోతి అతడితో ఇండోనేషియా పర్యటనకూ వెళ్లింది. కాగా డానిష్‌ను ఈ నెల 13న కేంద్రం అవాంఛనీయ వ్యక్తిగా ప్రకటించి దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశించింది. జ్యోతితో పాటు పంజాబ్‌లోని మలేర్‌కోట్లకు చెందిన మరో వితంతు మహిళ గుజాల(32) కూడా ఈ కేసులో కీలక నిందితురాలు. వీసా కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో పాక్ హై కమిషన్ కార్యాలయానికి వెళ్లిన ఆమెకు డానిష్ పరిచయమయ్యాడు. అతడితో తరచూ మాట్లాడుతూ ఉండేది. పెళ్లి చేసుకుంటానని డానిష్ ఆమెకు దగ్గర అయ్యాడు. ఏప్రిల్ 23న గుజాల మలేర్‌కోట్లకే చెందిన వితంతు మహిళ బాను నస్రీనను పాక్ హై కమిషన్ కార్యాలయానికి తీసుకువెళ్లగా డానిష్ ఆమెకు మరుసటి రోజే పాక్ వీసా ఇప్పించాడు. కాగా ఈ కేసులో అరెస్టయిన మరో ముగ్గురు వ్యక్తులు మలేర్‌కోట్లకు చెందిన యమీన్ మహమ్మద్, పటియాలలోని ఖల్సా కళాశాల విద్యార్థి దేవిందర్ సింగ్ ధిల్లాన్, నుహ్‌కు చెందిన అర్మాన్. యమీన్ డానిష్‌తో కలిసి ఆర్థిక, వీసా జారీ వ్యవహారాలు నడిపాడు. ధిల్లాన్ మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టల్ చిత్రాలను పోస్ట్ చేశాడు. దీంతో అతడిని అరెస్టు చేసిన పోలీసులు పలు కీలక వివరాలు రాబట్టారు. గత ఏడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్ వెళ్లిన అతడు అక్కడ ఐఎస్ఐ ఏజెంట్లకు భారత్‌కు సంబంధించిన సున్నిత సమాచారాన్ని అందజేశానని వెల్లడించాడు. అందుకు తనకు పెద్దమొత్తంలో డబ్బు ముట్టిందని చెప్పాడు. పటియాల కంటోన్మెంట్ వీడియోలూ ఇతడు పాక్‌కు పంపినట్లు గుర్తించారు. అర్మాన్ సిమ్ కార్డులు సమకూర్చడం, డబ్బు పంపిణీ వ్యవహారాలు చేశాడు. అంతేగాక పాక్ ఏజెంట్ల సూచనల మేరకు డిఫెన్స్ ఎక్స్‌పో-2025ని కూడా సందర్శించాడు. కాగా నిందితులంతా తమ నేరాలను అంగీకరించారు. పాక్ ఏజెంట్లు సమాజంలో మతపరంగా, సామాజికంగా సున్నిత మనస్తత్వం గలవారిని గుర్తించి డబ్బు, ప్రేమ, పెళ్లి పేరిట వలలో వేసుకుంటున్నారని పోలీసులు తెలిపారు.

పాలస్తీనా ప్రజలంతా లిబియాకు?

వాషింగ్టన్, మే 17: ఇజ్రాయెల్ దాడుల్లో కకావికలమైన గాజా ప్రాంతం నుంచి పాలస్తీనీయులను ఖాళీ చేయించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. సుమారు పది లక్షల మంది పాలస్తీనా ప్రజలను శాశ్వతంగా లిబియాకు తరలించనున్నట్టుగా అమెరికా అధికార వర్గాలను ఉటంకిస్తూ.. ఎన్‌బీసీ న్యూస్ కథనాన్ని ప్రచురించింది. దీనికి సంబంధించి లిబియా ప్రభుత్వంతో అమెరికా సీనియర్ అధికారులు చర్చలు జరుపుతున్నారని పేర్కొంది. పాలస్తీనా ప్రజల తరలింపునకు బదులుగా అమెరికా ఫ్రీజ్ చేసిన వేల కోట్ల రూపాయల లిబియా నిధులను విడుదల చేస్తామని ప్రతిపాదించినట్టు తెలిపింది. పూర్తిగా విధ్వంసమైన గాజా పరిస్థితి ఏమీ బాగోలేదని, ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని, వారిని ఖాళీ చేయించి.. దానిని స్వేచ్ఛా ప్రాంతం(ఫ్రీడమ్ జోన్)గా అభివృద్ధి చేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతంలోనే ప్రకటించడం గమనార్హం. మరోవైపు పాలస్తీనా తమ మాతృభూమి అని, దాన్ని రక్షించుకునేందుకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని పాలస్తీనా హమాస్ సీనియర్ అధికారి బసెమ్ స్పష్టం చేశారు. లిబియాలో సుమారు 14 ఏళ్ల క్రితం అంతర్యుద్ధం చెలరేగింది. అప్పటి నుంచీ ఆ దేశంలో పరిస్థితి అస్తవ్యస్తంగానే ఉంది. లిబియా పశ్చిమ ప్రాంతంలో అబ్దుల్ హమీద్ నేతృత్వంలో, తూర్పు ప్రాంతంలో ఖలీఫా హఫ్తార్ నేతృత్వంలో పాలన కొనసాగుతోంది. మొత్తం దేశంపై పట్టు కోసం ఈ రెండు వర్గాల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉండగా, ఆపరేషన్ 'గిడియాన్స్ చారియట్స్' పేరుతో ఇజ్రాయెల్ శనివారం గాజాపై విరుచుకుపడింది. ఈ దాడుల్లో 100 మంది మరణించారు. గాజా భూభాగంలో యుద్ధాన్ని ఉధృతం చేయడంలో భాగంగా అపహరణకు గురైనవారి విడుదలతో పాటు హమాస్‌ను ఓడించడం వంటి లక్ష్యాలను సాధించడానికే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఇజ్రాయెల్ సైన్యం 'టెలిగ్రాం'లో పోస్టు చేసింది.

ట్రంప్ నోట మళ్లీ జీరో టారిఫ్ మాట!



న్యూయార్క్, మే 17: భారత సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి అక్కసు వెళ్లగక్కారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 100 శాతం సుంకాలను తగ్గించుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందంటూ మళ్లీ మొదటికొచ్చారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం కోసం తానేమి తొందరపడటం లేదని చెప్పారు. తాజాగా ఓ న్యూస్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. 'ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. వారు వ్యాపారాలు చేయడాన్ని దాదాపు అసాధ్యం చేస్తున్నారు. ప్రతీకార సుంకాల నేపథ్యంలో అమెరికాకు 100% సుంకాలు తగ్గించుకునేందు (జీరో టారిఫ్‌ల) కు సిద్ధంగా ఉన్నారు. ఆ దేశంతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం అమల్లోకి రానుంది. ఈ విషయంలో నాకేం తొందరలేదు. మాతో ఒప్పందానికి చాలా దేశాలు ముందుకొస్తున్నాయి. అందరితో ఒప్పందాలంటే మా వల్ల కాదు. ప్రస్తుతం భారత్‌తో చర్చలు జరుగుతున్నాయి' అంటూ వ్యాఖ్యానించారు. ఇదివరకు ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలే చేయగా.. భారత్ తోసిపుచ్చింది.

'నీట్' ఫలితాల విడుదలపై మద్రాస్ హైకోర్టు స్టే

చెన్నై, మే 17(ఆంధ్రజ్యోతి): 'నీట్' ఫలితాల విడుదలపై మద్రాసు హైకోర్టు స్టే విధించింది. దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర యూజీ వైద్య కోర్సులకు మే 4న నీట్‌ను నిర్వహించారు. పరీక్ష జరుగుతున్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందిపడిన తమకు మళ్లీ పరీక్ష నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలంటూ తిరువళ్లూర్, రాణిపేట జిల్లాలకు చెందిన 13మంది విద్యార్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలను విచారించిన మద్రాసు హైకోర్టు.. ఫలితాల విడుదలపై స్టే విధించింది.

మా ఎయిర్‌బేస్‌లను భారత్ దెబ్బతీసింది



నూర్‌ఖాన్ వైమానిక స్థావరంపై దాడి చేసింది

- తొలిసారి అంగీకరించిన దాయాది దేశం
- దాడుల విషయం ఆర్మీచీఫ్ అర్ధరాత్రి తెలిపారు
- ధ్రువీకరించిన ప్రధాని షెహబాజ్ షరీఫ్

న్యూఢిల్లీ, మే 17 : ఆపరేషన్ సిందూర్ దెబ్బ బలంగా తగిలిన విషయం ఎట్టకేలకు దాయాది దేశం అంగీకరించింది. తమ వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని పాకిస్థాన్ తొలిసారి ఒప్పుకొంది. రావల్పిండిలోని నూర్‌ఖాన్ సహా పలు ప్రాంతాల్లోని ఎయిర్‌బేస్‌లపై ఈ దాడులు జరిగాయని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ స్వయంగా ధ్రువీకరించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, ఎయిర్‌బేస్‌లపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. తమ ఎయిర్‌బేస్‌లు లక్ష్యంగా దాడులు జరిగినట్టు ఈ నెల 10వ తేదీ తెల్లవారుజామున, 2.30 గంటలకు, ఆర్మీ చీఫ్ మునీర్ ఫోన్‌చేసి తనకు తెలిపారని షెహబాజ్ వివరించారు. ఆయన ప్రకటనకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఆ వీడియోను అనుసరించి.. ప్రధాని షరీఫ్ శుక్రవారం రాత్రి ఓ కార్యక్రమంలో మాట్లాడారు. భారత క్షిపణులు తమ లక్ష్యాన్ని చేరుకున్నాయని ఆయన అంగీకరించారని పాకిస్థాన్‌కు చెందిన జియో న్యూస్‌ను ఉటంకిస్తూ ఏఎన్ఐ వార్తాసంస్థ తెలిపింది. భారత్ దాడులను ఎదుర్కొనేందుకు స్వదేశీ సాంకేతికతతోపాటు చైనా తయారీ జెట్లను వైమానిక దళం ఉపయోగించిందని తెలిపారు. కాగా, పాక్ ప్రధాని వ్యాఖ్యల వీడియోను బీజేపీ నేత అమిత్ మాలవీయా 'ఎక్స్'లో పంచుకున్నారు. "నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ సహా ఇతర స్థావరాలను భారత్ పేల్చివేసిందని స్వయంగా పాకిస్థాన్ అంగీకరించింది. పాక్‌లో బాగా లోపలకు చొచ్చుకెళ్లి మనం జరిపిన క్షిపణి దాడుల వార్తలతో అర్ధరాత్రి ప్రధాని షెహబాజ్ షరీఫ్ నిద్రలేశారు. ఆపరేషన్ సిందూర్ విధ్వంస విస్తృతి ఏ స్థాయిలో ఉన్నదనేది ఇది తెలియజేస్తోంది" అని ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌ను కాదని థరూర్‌కు పట్టం

(మొదటి పేజీ తరువాయి)

మా పార్టీ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని.. అఖిలపక్షం బృందాలకు పేర్లను పంపాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్, రాజ్యసభ ఎంపీ సయ్యద్ నాసిర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్ పేర్లను రాహుల్‌గాంధీ ప్రతిపాదించారు. కేంద్రం మాత్రం ఏకపక్షంగా శశిథరూర్ పేరును ప్రకటించింది. దీన్ని బట్టి, ముందుగానే పేర్లను నిర్ణయించుకుని, నామమాత్రంగా ఖర్గే, రాహుల్‌ను పేర్లివ్వాలని అడిగారని స్పష్టమవుతోంది" అని వ్యాఖ్యానించారు. ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనపై మోదీ మౌనం వీడడం లేదని ఎద్దేవా చేశారు.



థరూర్, రవిశంకర్, బైజయంత్, సంజయ్‌కుమార్ ఝా, కనిమొళి, సుప్రియా సూలే, శ్రీకాంత్ శిందే

ఆ ఏడుగురు ఎంపీలు వీరే..

ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించబోమనే సందేశాన్ని ఐక్య రాజ్య సమితి(ఐరాస) భద్రతామండలిలోని సభ్య దేశాలతోపాటు.. ఇతర ప్రధాన భాగస్వామ్య దేశాలకు వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం శనివారం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఒక్కో బృందంలో ఆరేడుగురు ఎంపీలతో పాటు.. సీనియర్ దౌత్యవేత్తలు, మాజీ రాయబారులుంటారు. ఈ బృందాలకు.. ఏడుగురు ఎంపీలు నేతృత్వం వహిస్తారు. వీరిలో నలుగురు అధికార ఎన్డీయే కూటమి, మరో ముగ్గురు విపక్ష ఇండియా కూటమి పార్టీల పార్లమెంట్ సభ్యులు. ఈ జాబితాలో శశిథరూర్(కాంగ్రెస్), రవిశంకర్‌ప్రసాద్(బీజేపీ), బైజయంత్ పాండా(బీజేపీ), సంజయ్‌కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి(డీఎంకే), సుప్రియా సూలే(ఎన్‌సీపీ-శరద్‌పవార్), శ్రీకాంత్ శిందే(శివసేన) ఉన్నారు. ఈ నెల 22 తర్వాత ఈ బృందాలు విదేశాలలో పర్యటించే అవకాశాలున్నాయి. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది చనిపోవడం, పాక్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాదంపై ఈ బృందాలు విదేశాలలో ప్రచారం చేస్తాయి.


పీవీ బాటలో మోదీ!

దౌత్య యుద్ధంపై మాజీ ప్రధాని పీవీ బాటనే ఇప్పుడు మోదీ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. 1994లో కశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ పాకిస్థాన్ దుష్ప్రచారం చేసింది. జెనీవాలోని ఐక్య రాజ్య సమితి మానవ హక్కుల కమిషన్‌లో తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దాంతో పీవీ అప్పటి విపక్ష నేత వాజ్‌పేయి నేతృత్వంలో ఓ ప్రతినిధి బృందాన్ని జెనీవాకు పంపించారు. ఆ బృందంలో అప్పటి జమ్మూకశ్మీర్ సీఎం ఫరూక్ అబ్దుల్లా, సల్మాన్ ఖుర్షీద్, హమీద్ అన్సారీ ఉన్నారు. వీరి దౌత్య నీతితో పాక్ ప్రవేశపెట్టిన తీర్మానం వీగిపోయింది. 2008లో కూడా ముంబై ఉగ్రదాడుల్లో పాక్ ప్రమేయముందనే సందేశాన్ని ప్రపంచదేశాలకు అందించేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ బృందాలను పంపారు. ఇప్పుడు మోదీ కూడా.. పాక్ కుతంత్రాలపై ప్రపంచానికి వివరించే ప్రయత్నం చేస్తున్నారు.

డీ4 వ్యవస్థ కోసం బీఈఎల్, ఆర్మీ మధ్య ఒప్పందం

డ్రోన్ దాడులను సమర్థవంతంగా అడ్డుకునేందుకు దోహదపడే ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్ (ఐడీడీఐఎస్ లేదా డీ4)కు సంబంధించి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), భారత ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ శుక్రవారం ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ వ్యవస్థను మేక్ ఇన్ ఇండియాలో భాగంగా డీఆర్‌డీవో, బీఈఎల్‌లు సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. శత్రు డ్రోన్లను గుర్తించడంతోపాటు ట్రాక్ చేయడం, ధ్వంసం చేయడానికి ఐడీడీఐఎస్‌ను అభివృద్ధి చేశారు. ఇది గగనతల ముప్పుల నుంచి రక్షణ కల్పించడంలో కీలకంగా మారుతోంది. గత ఏప్రిల్ 7 తర్వాతి నుంచి అదనంగా రూ.572 కోట్ల విలువైన ఆర్డర్లను పొందినట్టు బీఈఎల్ వెల్లడించింది. సంస్థ పొందిన ప్రధాన ఆర్డర్లలో ఐడీడీఐఎస్‌తో పాటు సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియో(ఎస్‌డీఆర్), జామర్లు, విడిభాగాలు వంటివి ఉన్నాయి.

లోకం తీరు



తుర్కియేకు అమెరికా 'సైడ్ విండర్' క్షిపణులు

న్యూఢిల్లీ, మే 17 : తుర్కియేకు 304 మిలియన్ డాలర్ల విలువైన క్షిపణులను విక్రయించే ఒప్పందానికి ఇటీవల ఆమోదం తెలిపిన అమెరికా.. ఆ ఒప్పందంలో భాగంగా 60 ఏఐఎం-9ఎక్స్ సైడ్ విండర్ క్షిపణులను సరఫరా చేయనుంది. స్వల్ప శ్రేణి ఎయిర్ టు ఎయిర్ క్షిపణి అయిన సైడ్ విండర్‌ను ఎఫ్-16వీ యుద్ధ విమానాల్లో వినియోగించవచ్చు. గగనతలంలో యుద్ధ విమానాల మధ్య జరిగే పోరులో ఈ సైడ్ విండర్ క్షిపణులు అత్యంత ప్రభావం చూపుతాయి. తుర్కియే ఇటీవల 40 ఎఫ్-16వీ విమానాలను సమకూర్చుకోగా.. ఈ సైడ్ విండర్‌లతో ఆ దేశ వాయుసేన మరింత బలోపేతం కానుంది. అయితే, భారత్‌కు వ్యతిరేకంగా ఇటీవల పాకిస్థాన్‌కు డ్రోన్లు, క్షిపణులు అందజేసిన తుర్కియే.. ఈ సైడ్‌విండర్‌లను కూడా పాక్‌కు ఇచ్చే ప్రమాదం ఉంది.

బ్రహ్మోస్ క్షిపణుల కోసం మరో 20 సుఖోయ్ విమానాల అప్‌గ్రేడ్

న్యూఢిల్లీ, మే 17: పాకిస్థాన్, చైనాలకు కంటి మీద నిద్ర లేకుండా చేసేందుకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నది. ఆపరేషన్ సిందూర్‌లో పాక్ వెన్ను విరవడంలో బ్రహ్మోస్ క్షిపణులు కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో బ్రహ్మోస్-ఏ క్షిపణులను మోసుకెళ్లేందుకు వీలుగా మరో 20 సుఖోయ్ యుద్ధ విమానాలను అప్‌గ్రేడ్ చేయాలని కేంద్రం నిర్ణయించింది. దీంతో బ్రహ్మోస్-ఏ క్షిపణులను మోసుకెళ్లే సామర్థ్యం గల సుఖోయ్ యుద్ధ విమానాల సంఖ్య 60కి చేరుకుంది. ఈ బాధ్యతను హెచ్ఏఎల్‌కి అప్పగించారు. ప్రస్తుతం 2.5-టన్నుల బ్రహ్మోస్-ఎ క్షిపణిని సుఖోయ్ విమానం మోసుకెళ్లగలుగుతుంది. ఇక నుంచి 2.8 టన్నుల బ్రహ్మోస్-ఎ క్షిపణిని 400 కి.మీలకు పైగా దూరంలోని లక్ష్యాన్ని ఢీకొట్టేలా సుఖోయ్ విమానాలను అభివృద్ధి చేస్తారు.

రాష్ట్రపతికి గడువు.. కేంద్రమే పెట్టింది!



2016లో రెండు మెమోలు జారీ చేసిన కేంద్ర హోంశాఖ

- రాష్ట్రాల బిల్లుల మీద 3 నెలల్లోపు ఆమోదం తెలుపాలని రాష్ట్రపతికి సూచన
- ఆ మెమోలనే ప్రస్తావించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, మే 17: రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లుల మీద గవర్నర్లు, రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు ఆమోదముద్ర వేయాలని పేర్కొంటూ సుప్రీంకోర్టు తీర్పునివ్వటం మీద రాష్ట్రపతి తాజాగా ఆక్షేపణ తెలిపిన విషయం తెలిసిందే. అయితే, బిల్లుల ఆమోదం గడువు విషయంలో సుప్రీంకోర్టు కొత్తగా ఏమీ చెప్పలేదని, కేంద్రప్రభుత్వం గతంలో స్వయంగా విడుదల చేసిన కొన్ని అధికారిక ఉత్తర్వులనే ప్రస్తావించి, వాటిని అమలు చేయాలని నిర్దేశించిందని తాజాగా వెల్లడైంది. ప్రభుత్వ నిర్ణయాల్లో జాప్యాన్ని నివారించటం కోసం.. బిల్లులను రాష్ట్రపతి మూడు నెలల్లోపు ఆమోదించాలని సూచిస్తూ కేంద్ర హోంశాఖ 2016లో రెండు మెమోలు జారీ చేసింది. తీర్పును వెలువరించిన సందర్భంగా జస్టిస్ జేబీ పార్దీవాలా వీటి గురించి ప్రస్తావిస్తూ.. 'గవర్నర్ సిఫార్సు మేరకు అందిన బిల్లుల మీద మూడు నెలల్లోపు రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర హోంశాఖ పేర్కొన్న గడువు సముచితమైనదేనని భావిస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ మేరకు 2016 ఫిబ్రవరి 4వ తేదీన కేంద్ర హోంశాఖ జారీ చేసిన తొలి మెమోను సుప్రీంకోర్టు తన తీర్పులో ఉదహరించింది. 'స్పష్టమైన నిబంధనలున్నప్పటికీ, రాష్ట్రాల బిల్లులకు సంబంధించి అనవసర జాప్యం జరుగుతోంది. దీనిని నివారించటానికి, రాష్ట్రాల నుంచి బిల్లు అందిన మూడు నెలల్లోపు తుది నిర్ణయం తీసుకోవాలి. దీనిని కచ్చితంగా పాటించాలి' అని ఈ మెమో స్పష్టంగా పేర్కొనటం గమనార్హం. అంతేకాదు, రాష్ట్రాల నుంచి వచ్చిన బిల్లులలోని అంశాల ఆధారంగా సదరు బిల్లులను సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలకు పంపటంలో కేంద్రహోంశాఖ మధ్యవర్తిగా వ్యవహరిస్తుందని, బిల్లులోని భాష, పదాల కూర్పు, రాజ్యాంగపరమైన ఆమోదాన్ని కలిగి ఉందా? అన్నవాటిని పరిశీలించటానికి కేంద్ర న్యాయ శాఖకు పంపాలని ఆ మెమో పేర్కొంది. బిల్లును అందుకున్న మంత్రిత్వశాఖ 15 రోజుల్లోపు తన స్పందన హోంశాఖకు తెలియజేయాలని, జాప్యం జరిగితే అందుకు కారణాలు తెలపాలని స్పష్టం చేసింది. నెలలోపు ఎటువంటి స్పందన లేకపోతే, సదరు శాఖకు ఆ బిల్లు మీద అభ్యంతరాలు లేవని భావించాలని తెలిపింది.

నెలలోపు రాష్ట్రాలు వివరణ ఇవ్వాలి

2016 ఫిబ్రవరి 4వ తేదీనే కేంద్రహోంశాఖ జారీ చేసిన రెండో మెమోను కూడా సుప్రీంకోర్టు తన తీర్పులో ఉదహరించింది. బిల్లు మీద సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖకు ఏమైనా అభ్యంతరాలున్నా, మరిన్ని వివరాలు కావాలని భావించినా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కచ్చితంగా తెలియజేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలు నెలలోపు వివరణ ఇవ్వాలని ఈ మెమో పేర్కొంది. నిర్ణయాత్మక ప్రక్రియలో ఉన్న వివిధ భాగస్వాములకు గడువు విధించటం అనేది.. రాజ్యాంగ విధులను నిర్దేశించే ఆర్టికల్ 201కు ఏ రకంగానూ విరుద్ధం కాదని జస్టిస్ పార్దీవాలా స్పష్టం చేశారు. ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపిన బిల్లులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని గతంలో వచ్చిన సర్కారియా, పూంఛీ కమిషన్లు చేసిన సిఫార్సులకు తగినట్లుగానే 2016లో కేంద్రం జారీ చేసిన మెమోలు ఉన్నాయని నిపుణులు గుర్తు చేస్తున్నారు.

ముంబైలో ఇద్దరు ఐఎస్ సభ్యుల అరెస్ట్

న్యూఢిల్లీ, మే 17: ఇస్లామిక్ స్టేట్(ఐఎస్) ఉగ్ర సంస్థకు చెందిన నిద్రాణ దళాల(స్లీపర్ మాడ్యూల్)తో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అరెస్ట్ చేసింది. అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్ 2023లో మహారాష్ట్రలోని పుణెలో ఐఈడీ తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో నిందితులు. రెండేళ్లుగా తప్పించుకు తిరుగుతున్నారు. వీరిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది. వీరి సమాచారం ఇచ్చిన వారికి ఎన్ఐఏ రూ.3 లక్షల చొప్పున నగదు బహుమతిని ప్రకటించింది. తాజాగా వీరిద్దరూ ఇండోనేషియా రాజధాని జకర్తాలో తలదాచుకుంటున్నట్లు సమాచారం అందుకున్న ఎన్ఐఏ.. బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ సాయంతో అరెస్టు చేసింది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎన్ఐఏ వీరిని అదుపులోకి తీసుకుంది.

జన్యువును మార్చి.. మృత్యువును ఏమార్చి!

- అమెరికాలో 7 నెలల చిన్నారికి అరుదైన 'జన్యు సవరణ' చికిత్స
- భారత సంతతి వైద్యుడు కిరణ్ ముసునూరు కీలకపాత్ర



కిరణ్ అండ్ రెబెక్కా

వాషింగ్టన్, మే 17: అమెరికాలోని పెన్సిల్వేనియాకు చెందిన చిన్నారి కేజే మల్డూన్. పుట్టుకతోనే ఏదో అనారోగ్యం. పరీక్షలు చేసిన వైద్యులు 'సీపీఎస్ 1'గా పిలిచే అరుదైన జన్యులోపంగా గుర్తించారు. సగటున ప్రతి 13 లక్షల మందిలో ఒకరికి మాత్రమే వచ్చే సమస్య. ఇలా పుట్టిన చిన్నారుల్లో చాలా మంది కొన్ని నెలల్లోనే చనిపోతారు. ఒకవేళ బతికినా మానసిక, శారీరక ఎదుగుదల సరిగా ఉండక.. జీవచ్ఛవంలా బతకాల్సిందే. లక్షల మందిలో ఒకరికి వచ్చే సమస్య కాబట్టి.. దీనిపై పెద్ద స్థాయిలో పరిశోధనలు, ఔషధాల తయారీ వంటివేవీ లేవు. కానీ.. అమెరికా వైద్య నిపుణులు అత్యంత అరుదైన జన్యు సమస్యకు.. అంతే వినూత్నమైన 'జన్యు సవరణ (జీన్ ఎడిటింగ్)' చికిత్స చేసి కేజే ప్రాణాలు నిలబెట్టారు. జన్యుమార్పిడి చికిత్సల్లో ఉపయోగించే క్రిస్పర్ విధానం సాయంతో.. ఆ చిన్నారిలోని జన్యువులోని రసాయనాల అమరికలో ఉన్న లోపాన్ని సవరించారు. ఇలా 'ఓ వ్యక్తిలోని జన్యులోపాన్ని వారికే ప్రత్యేకించిన (పర్సనలైజ్డ్/ కస్టమైజ్డ్ జీన్ ఎడిటింగ్ థెరపీ) చికిత్స'తో నయం చేయడం ప్రపంచంలో ఇదే మొదటిసారి.

సరికొత్త విధానంలో రూపొందించి..

కేజే పుట్టిన రెండు వారాలకే అతడి కాలేయ కణాల్లోని ఓ జన్యువులో లోపాన్ని వైద్యులు గుర్తించారు. జీవక్రియల్లో భాగంగా మన శరీరంలో ఉత్పత్తయ్యే అమ్మోనియా, ఇతర విష పదార్థాలను నిర్వీర్యం చేసే ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేయడానికి ఆ జన్యువే కీలకం. దానిలో లోపం వల్ల ఆ ఎంజైమ్ సరిగా ఉత్పత్తిగాక.. శరీరంలో విష పదార్థాలు పేరుకుపోయి.. మెదడు దెబ్బతింటుంది. కోమాలోకి వెళ్లిపోయి, చనిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిపై ఫిలడెల్ఫియా పిల్లల ఆస్పత్రి నిపుణురాలు రెబెక్కా ఆర్లెన్స్ నిక్లాస్, పెన్సిల్వేనియా యూనివర్సిటీ వైద్య నిపుణుడు, భారత సంతతికి చెందిన కిరణ్ ముసునూరు బృందం ఫోకస్ చేసింది. వినూత్నమైన ప్రయోగాత్మక చికిత్స చేసేందుకు కేజే తల్లిదండ్రులు నికోల్, కైల్‌లను ఒప్పించింది. కణాల్లోని జన్యువులను కత్తిరించి.. ఏదైనా భాగాన్ని తొలగించడానికి, అవసరమైతే అతికించడానికి వీలయ్యే 'క్రిస్పర్ కాస్9' విధానాన్ని వినియోగించింది. కేజే కాలేయ కణాలను సేకరించి పరిశోధన చేసింది. అతడి కాలేయ కణాల్లోకి చొచ్చుకెళ్లి.. లోపం ఉన్న జన్యుభాగాన్ని మార్చేలా ఆదేశాలు ఇచ్చే పదార్థాన్ని రూపొందించింది. ఇందుకోసం సుమారు ఆరు నెలల సమయం పట్టింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో కేజే (అప్పటికి ఏడు నెలల వయసు)కు దానితో చికిత్స చేసింది. రెండు నెలల పాటు పూర్తిగా పర్యవేక్షణ చేసి, చికిత్స విజయవంతమైందని తేల్చింది. ఇప్పుడు కేజే పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్టు ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలతో బాధపడుతున్నవారికి ప్రత్యేకించిన చికిత్సలు చేసేందుకు ఈ ప్రయోగం మార్గం సుగమం చేసిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

నేడు నింగిలోకి నిఘా నేత్రం

- పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్ ద్వారా ఈవోఎస్-09 ఉపగ్రహ ప్రయోగం



సూళ్లూరుపేట, మే 17(ఆంధ్రజ్యోతి): సరిహద్దుల్లో నిరంతర నిఘా కోసం ఉద్దేశించిన ఈవోఎస్-09 (రీశాట్-1బీ) ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ నేడు నింగిలోకి మోసుకెళ్లనుంది. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి ఆదివారం ఉదయం 5.59 గంటలకు ఈ ప్రయోగం జరగనుంది. శనివారం ఉదయం 7.59 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. 22 గంటల పాటు ఈ కౌంట్‌డౌన్ కొనసాగుతుంది. ఒకటో ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. కాగా, రాకెట్‌లో ద్రవ ఇంధనం, హీలియం, నైట్రోజన్ గ్యాస్‌ను నింపే కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు పూర్తిచేశారు. ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకొని ప్రయోగ వేదిక పైనున్న పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్‌ను పరిశీలించారు. రీశాట్-1బీ ఉపగ్రహం బరువు 1,696.24 కిలోలు. దేశ భద్రత, సైనిక అవసరాల కోసం దీన్ని ప్రయోగిస్తున్నారు. భారత్‌కు ఇప్పటికే అంతరిక్షంలో 50కి పైగా ఉపగ్రహాలు ఉన్నాయి. ఈ రాడార్ ఇమేజింగ్ శాటిలైట్ వాటితో జత కలవనుంది. ఇప్పటికే కార్టోశాట్-1 ఉపగ్రహం లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో తిరుగుతూ చిత్రాలు అందిస్తోంది. అయితే అది రాత్రివేళల్లో ప్రతికూల వాతావరణంలో ఉపయోగపడటం లేదు. తాజాగా పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ ద్వారా ప్రయోగించే ఈవోఎస్-09 ఉపగ్రహంలో అమర్చిన సీ-బ్యాండ్ సింథటిక్స్ ఎపర్చర్ రాడార్ ద్వారా ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా అధిక రెజల్యూషన్‌తో కూడిన భూ ఉపరితల చిత్రాలు లభిస్తాయి.

ఐదేళ్ల దాకా సేవలు

ఈ ఉపగ్రహం ఐదేళ్ల సేవలందించనుంది. పాకిస్థాన్‌తో పాటు చైనా సరిహద్దుల్లోని సున్నిత ప్రదేశాలపై ఈ ఉపగ్రహం కన్ను ఉంటుంది. దేశ సరిహద్దు రక్షణే కాకుండా వ్యవసాయం, అటవీ, భూగర్భం, ప్రకృతి వైపరీత్యాలపై ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తుంది. రీశాట్-1బీ ఉపగ్రహం కక్ష్యలోకి చేరిన 101 నిమిషాల తరువాత తన పని ప్రారంభిస్తుంది.



సీపీఐ మండల కార్యదర్శిగా అక్బర్

చిట్యాల, మే 17(ఆంధ్రజ్యోతి): సీపీఐ మండల కార్యదర్శిగా చిట్యాలకు చెందిన ఎండీ అక్బర్ ఎన్నికయ్యారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా అక్బర్, సహాయకార్యదర్శిగా గుండ్రాంపల్లికి చెందిన జిల్లా సత్యంతో మరో 13మందిని కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రవణ్‌కుమార్ తెలిపారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

నల్లగొండరూరల్, మే 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న సార్వత్రిక సమ్మెను నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 20వ తేదీన చేపట్టనున్న సమ్మెను వాయిదా వేసినట్లు తెలిపారు. జూలైలో జరిగే సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

21న వక్ఫ్‌బోర్డు చట్టం సవరణపై బహిరంగ సభ

నల్లగొండ, మే 17(ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన సాయంత్రం 6 గంటలకు క్లాక్‌టవర్ సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ మౌలానా బషీర్ ఖాస్మీ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నల్లగొండ దారుల్ ఉల్ ఉలూం మదర్సా ప్రిన్సిపాల్ మౌలానా ఏస్సానుద్దీన్ ఖాస్మీ పర్యవేక్షణలో జరిగే ఈ బహిరంగ సభకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లాబోల్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, మౌలానాలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ముస్లిం మైనార్టీలందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రజాతంత్ర లౌకికవాదులు, సెక్యులర్ వాదులు, ముస్లిం పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని చట్టానికి వ్యతిరేకంగా గళం విప్పాలని పేర్కొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

నకిరేకల్, మే 17 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యల పరిష్కారం టీయూడబ్ల్యూజే ఐజేయూ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. నకిరేకల్‌లో శనివారం జరిగిన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐజేయూ ముందుంటుందన్నారు. హెల్త్‌కార్డులు లేక అనారోగ్యం బారినపడి పలువురు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రూ.15 లక్షల వరకు వైద్యసేవలకు ఉపయోగపడే విధంగా హెల్త్‌కార్డులను అర్హులైన జర్నలిస్టులందరికీ మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మాదూరి యాదగిరి, ఉపాధ్యక్షుడు ఏళ్ల బయ్యన్న, సహాయకార్యదర్శి వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నల్లగొండ టౌన్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు రేపాల సతీష్, నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు సతీష్, జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న అసోసియేషన్ కార్యదర్శి అమీనుద్దీన్

నల్లగొండ స్పోర్ట్స్, మే 17 (ఆంధ్రజ్యోతి): యువత ఆసక్తి ఉన్న క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించి, రాణించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ అమీనుద్దీన్ అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన అండర్ -25 జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ ఆటలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన జట్లు జూన్ 9వ తేదీ నుంచి హెచ్‌సీఏ ఆధ్వర్యంలో జరి గే లీగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం జరిగిన ఎంపిక పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి 168 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను 6 జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన ఆరు జట్లు రౌండ్ ర్యాబిన్ లీగ్ పద్ధతిలో నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట, నకిరేకల్ ప్రాంతాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాయి. ఆరు జట్ల నుంచి ప్రతిభ కనబర్చిన క్రికెట్ క్రీడాకారులతో జిల్లా జట్టు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు షఫీనుద్దీన్, బుచ్చిబాబు, సాయికుమార్, సతీష్, అలీ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ము లేస్తోంది

- నత్తనడకన రోడ్డు నిర్మాణపు పనులు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు, ప్రజలు
- త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్



రోడ్డుపై దుమ్ములేస్తున్న దృశ్యం

నల్లగొండటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా బస్టాండ్ నుంచి గొల్లగూడెంవరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. నెలలు గడిస్తున్నా కేవలం కిలో మీటర్ మేర పనులు పూర్తిచేయకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పనులు మందకొడి సాగుతుండటంతో ప్రజలు దుమ్ములో ఉండాల్సి వస్తుంది.రోడ్డుపై వాహనాలు తిరిగే సమయంలో ఎదురుగా ఉన్న చిన్న చిన్న వాహనాలు దుమ్ముకు కనిపించడం లేదు. దుమ్ము లేవకుండా నీటిని చల్లాల్సి ఉన్నా నామమాత్రంగా నీరు చల్లుతుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

నిత్యం వందలాది వాహనాల రాకపోకలు

బస్టాండ్ నుంచి గొల్లగూడ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగా బస్టాండ్, రైల్వేస్టేషన్, అవుట్‌డోర్ స్టేడియం, కలెక్టరేట్‌లకు వెళ్లాలంటే ఇదే రోడ్డు మార్గం గుండా పయనించాల్సి ఉంది. అయితే మూడు నెలల క్రితం ప్రారంభించిన ఈ రోడ్డు పనులు నత్తనడకన సాగుతుండటంతో సామాన్యులకు ఇబ్బందులు తప్పడంలేదు. రోడ్డు కంకర, డస్ట్ వేసి వదిలివేయడంతో ఆ మార్గం గుండా వెళ్లేవారికి నరకం కనబడుతుంది. ముఖ్యంగా బస్టాండ్, గవర్నమెంట్ ఆస్పత్రి ఏరియాల్లో రోడ్లపై వ్యాపారం చేసుకునే చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు వెంట ఉండటం దుమ్ము ధూళి అంతా తినుబండారాలపై పడుతుండటంతో వ్యాపారులు వ్యాపారం కూడా చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. మరో వైపు వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంకరతేలిన రోడ్డుపై ప్రయాణించాలంటేనే భయమేస్తుందని వాహనదారులు వాపోతున్నారు. వెంటనే రోడ్డును పూర్తి చేసి ప్రజల కష్టాలను తీర్చాలని ఆ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నత్తనడకన విస్తరణ పనులు

గత ప్రభుత్వ హయాంలో మర్రిగూడ బైపాస్ నుంచి క్లాక్‌టవర్, బస్టాండ్, గొల్లగూడ, పెద్దబండ మీదుగా కలెక్టరేట్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. అయితే అప్పట్లో మర్రిగూడ బైపాస్ నుంచి క్లాక్‌టవర్ మీదుగా బస్టాండ్ వరకు గొల్లగూడ నుంచి పెద్దబండ మీదుగా కలెక్టరేట్ వరకు రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి సుందరీకరణలో భాగంగా సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేశారు. అయితే బస్టాండ్ నుంచి గొల్లగూడ వరకు వేయాల్సిన రోడ్డు పనులు వివిధ కారణాలతో అప్పట్లో నిలిచిపోయాయి. ఆ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ రావడం చకచకా జరిగిపోయాయి. దీంతో ఆ రోడ్డు పనులు కొంతకాలం పెండింగ్‌లో పడ్డాయి. అయితే నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక కూడా కొతకాలం వరకు రోడ్డు పనులు చేపట్టలేదు. ఇటీవలే మూడు నెలల క్రితం నిలిచిపోయిన కిలోమీటర్ మేర పనులను ప్రారంభించారు. అయినా ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు. కేవలం కంకర, డస్ట్ వేసి వదిలివేశారు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా రోడ్డు పనులు వెంటనే పూర్తి చేసి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



కళ్లు పాడవుతున్నాయి



ఈ మార్గం నుంచి నిత్యం ద్విచక్ర వాహనంపై వెళ్తుంటాను. రోడ్డు పనులు పూర్తి కాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. రోడ్డుపై ఉన్న దుమ్మంతా కళ్లలో పడుతుంది. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీనికి తోడు దుమ్ము కళ్లలో పడటం కారణంగా కళ్లు కూడా పాడవుతున్నాయి. పనులు పూర్తయ్యే వరకు ఈ రోడ్డుపై ప్రయాణం నరకంగా ఉండేలా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పనులను పూర్తి చేయించాలి.

- పగిళ్ల శంకర్, గొల్లగూడ, నల్లగొండ

సమస్యల పరిష్కారానికి పోరాడాలి

● సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య

నల్లగొండ రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయడానికి సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని సుందరయ్య భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మె వాయిదా నేపథ్యంలో సమ్మె డిమాండ్లను కొనసాగిస్తూ నిరసన ప్రదర్శనలు చేపట్టాలని సూచించారు. నల్లగొండ పట్టణంలో నిర్వహించే భారీ నిరసన ప్రదర్శనలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సమ్మెను జూలై 9వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు. సమ్మె డిమాండ్లను కొనసాగిస్తూ నల్లగొండ పట్టణంలో ఉదయం 9 గంటలకు సుభాష్ విగ్రహం నుంచి నిరసన ర్యాలీ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు అవుట రవీందర్, సలివోజు సైదాచారి, పందుల లింగయ్య, మిరియాల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వంశీకృష్ణకు క్షమాపణలు చెప్పాలి

● మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు మధుబాబు

నల్లగొండటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రారంభమైన సరస్వతీ పుష్కరాల ప్రారంభోత్సవానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఆహ్వానించకపోవడం దురదృష్టకరమని, ఎంపీని కావాలని ఉద్దేశపూర్వకంగా అవమానించడంపై మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంఘటనకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అయిన శ్రీధర్‌బాబు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి బాధ్యత వహించి ఎంపీకి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రజలతో ఎన్నుకోబడిన ఒక మాల సామాజిక వర్గానికి చెందిన ఎంపీ వంశీకృష్ణకే ఇలాంటి అవమానం ఎదురైతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఒక్కసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాలమహానాడు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జంగాల లక్ష్మమ్మ, రాష్ట్ర కార్యదర్శులు జంగాల బిక్షం, గండమల్ల జానయ్య, నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు రువ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు అనంతరాములు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న తహసీల్దార్ రాములు

గట్టుప్పల్, మే 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాములు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాములు మాట్లాడుతూ తల్లిదండ్రులు బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నామ జగన్నాథం, సంపత్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్, నాయకులు రావుల రమేష్, రావుల పర్వతాలు పాల్గొన్నారు.

అందాల పోటీలను రద్దు చేయాలి : ఐద్వా

నల్లగొండరూరల్, మే 17(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో జరుగుతున్న అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్ చేశారు. పట్టణంలోని పానగల్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమాజంలో సగభాగమైన మహిళలను ఆత్మాభిమానాన్ని అవమానించే విధంగా అందాల పోటీలు జరుగుతున్నాయని అన్నారు. మహిళల ప్రదర్శన సిగ్గు చేటు అన్నారు. రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చే విధంగా ఉన్న మిస్ వరల్డ్ అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలని హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలకు ఉపాధి కల్పించే విధంగా విద్య, వైద్యం పై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు లింగమ్మ, బుజ్జమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు, మే 17(ఆంధ్రజ్యోతి): మునుగోడు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం ఆవాస గ్రామానికి చెందిన యంపల్ల నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. బాధిత కుటుంబానికి సహాయం చేసేందుకు మృతుడితో పదవ తరగతి చదువుకున్న బాల్యమిత్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అందరూ కలిసి సమకూర్చిన రూ. 1.02 లక్షలతో పాటు ఒక నెలకు సరిపడా సన్నబియ్యం కలిపి బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా తనమిత్రుడు భౌతికంగా దూరమైనా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి ఓదార్చారు.

కాళేశ్వరంలో బీఆర్‌ఎస్ నాయకుల పుష్కరస్నానాలు

నల్లగొండ, మే 17 (ఆంధ్రజ్యోతి): సరస్వతి నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వద్ద గల త్రివేణి సంగమంలో బీఆర్‌ఎస్ నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, రేగట్టే మహేందర్‌రెడ్డి పుష్కరస్నానాలు ఆచరించారు. అనంతరం ముక్తేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు

చిట్యాల, మే 17 (ఆంధ్రజ్యోతి): నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ నకిరేకల్ డివిజన్ సహాయ సంచాలకుడు జానీమియా తెలిపారు. శనివారం విత్తనాలు, ఎరువుల డీలర్లతో చిట్యాలలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్టు పెడతామని, గరిష్ఠ ధరకు మించి విక్రయించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో పగిడిమర్రి గిరిబాబు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

రామగిరి, 17 రామగిరి (ఆంధ్రజ్యోతి): తరగతి గదిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని అసిస్టెంట్ మానిటరింగ్ ఆఫీసర్ రామచంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి అంశాలపై ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సబ్జెక్ట్‌లో మండల రీసోర్స్ పర్సన్ ఉదావత్ లచ్చిరాంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ నాగయ్య, డీఆర్పీలు బాలాజీ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కోర్సుల్లో 50 శాతం రాయితీతో శిక్షణ

నల్లగొండ టౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ కోసం విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీతో ఈ నెల చివరి వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సెట్విన్ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ ఎం.సరిత తెలిపారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సులు, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, డీజిల్ మెకానిక్. ఆటోక్యాడ్, ఈ వెహికల్, రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండీషనింగ్, సెల్‌ఫోన్ రిపేరింగ్‌లలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కోర్సులను బట్టి శిక్షణ సమయం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు 9705041789 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బాలిక వైద్యానికి 'ఆపద్బాంధవ్' సాయం

నార్కట్‌పల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలం ఏపీలింగోటం గ్రామానికి చెందిన యాకూబ్ అమీనబిలకు కుమార్తె అస్మా వైద్యచికిత్సల కోసం ఆపద్బాంధవ్ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ ద్వారా రూ.33 వేల ఆర్థిక సాయం అందజేశారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నగదు అందజేశారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న అస్మాకు ప్రతీ నెలా వేల రూపాయలతో ఔషధాలు కొనాల్సిన పరిస్థితి. పేదరికంతో బాధపడుతున్న అస్మా తల్లిదండ్రుల పరిస్థితిని గుర్తించి ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు పంజాల శశి, ప్రధాన కార్యదర్శి జక్కల స్వప్న, కోశాధికారి శ్రీకాంత్‌చారి, మను అర్జున్, పొట్టపాక గణేష్, వెంకటేష్, సాయికుమార్, అరుణ్, రవీందర్, హరికృష్ణ పాల్గొన్నారు.


ఏడాదిగా నిరీక్షణ

(5వ పేజీ తరువాయి)

వ్యక్తమవుతుంది. త్వరగా విద్యుత్ కనెక్షన్ కావాలనుకుంటే అదనంగా రూ.15వేల నుంచి రూ.20 వేలవరకు ఖర్చు పెట్టాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

వ్యవసాయ కనెక్షన్‌కు దరఖాస్తు చేయడమెలా?

వర్షాలు లేకపోవడం, ఉచిత విద్యుత్‌ను దృష్టిలో పెట్టుకుని బోర్లు, బావుల కింద పంటల సాగుకు రైతులు విద్యుత్ కనెక్షన్లు తీసుకుంటున్నారు. 5హెచ్‌పీ, 10 హెచ్‌పీ మోటార్లకు విద్యుత్ శాఖ కనెక్షన్లు మంజూరు చేస్తుంది. 5హెచ్‌పీ కనెక్షన్‌కు మీసేవలో రైతు రూ.5,350 చెల్లించాలి. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, పాస్‌బుక్ జిరాక్స్, సర్వే నెంబర్, సెల్ నెంబర్లతో దరఖాస్తు చేసుకోవాలి. రెవెన్యూ శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఒరిజినల్ పేపర్లను విద్యుత్ శాఖ సెక్షన్ కార్యాలయంలో సమర్పించాలి. దరఖాస్తు తీసుకున్న అనంతరం ఏఈ, లైన్ ఇన్‌స్పెక్టర్ ద్వారా సర్వే చేయిస్తారు. ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎస్టిమేషన్ తయారుచేసి అనంతరం మంజూరుకు అనుమతి లభిస్తుంది. నెలరోజుల వ్యవధిలో ఈ ప్రక్రియ పూర్తిచేసి రైతులకు కనెక్షన్ ఇవ్వాలి. ఈ విద్యుత్ కనెక్షన్లకు ప్రభుత్వం రైతులకు రూ.70వేలు సబ్సిడీ ఇస్తుంది.



చికెన్ ధరలు	
లైవ్	147
డ్రెస్	213
స్కిన్‌లెస్	243
గుడ్లు డజన్	66
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	39.0
కనిష్ఠం	23.0

అద్దెకు ఇల్లు కావాలని..

● కాళ్లూచేతులు కట్టేసి.. ● వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసుచోరీ ● నకిరేకల్‌లో ఘటన

ఇల్లు అద్దెకోసం వచ్చామని చెప్పి, ఓ వృద్ధురాలిపై దాడి చేశారు. ఆమె ఒంటిపై బంగారు గొలుసును కూడా అపహరించుకుపోయారు. నకిరేకల్‌లోని వీటీ కాలనీలో శనివారం ఈ ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు పాల్గొనగా వృద్ధురాలు గాయపడింది. 6

బుద్ధవనం.. అసంపూర్ణం!

ప్రపంచ ప్రసిద్ధ బౌద్ధ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నాగార్జునసాగర్ వద్ద చేపట్టిన బుద్ధవనం ప్రాజెక్టు అసంపూర్ణంగా మిగిలింది. రెండు దశాబ్దాల క్రితం పునాదిరాయి వేసిన ఈ పథకం కిం ద ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలు, పనులతో పర్యాటక సందడి కనిపిస్తు న్నా, ఇంకా కీలకమైన పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. నిధుల కొరతతో పాటు అంతర్జాతీయ బౌద్ధ సమాజం నుంచి అవసరమైన మేర మద్దతు, తో డ్పాడును కూడగట్టలేకపోవడంతో పెండింగ్ పనులకు మోక్షం కలగడం లేదు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)



నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం

- ప్రపంచ ప్రసిద్ధ ప్రాజెక్టు పనుల్లో జాప్యం
- రెండు దశాబ్దాల్లో సగం మేర పూర్తి
- ప్రాజెక్టు పూర్తయితే అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక క్షేత్రంగా విరాజిల్లే అవకాశం
- రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని సూచనలు

బుద్ధుని పుట్టుక నుంచి నిర్యాణం వరకు ప్రతీ ఘట్టాన్ని తెలియజేసేలా సాగర్‌లో స్మారక నిర్మాణాలు చేపట్టాలి. వనాలు నిర్మించడంతోపాటు బుద్ధిజం విశేషాలను తెలియజేసేలా ఏర్పాట్లు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ప్రాజెక్టుపై దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేసేందుకు చొరవ తీసుకోవాలని పలువురు బుద్ధిస్టులు కోరుతున్నారు.

కీలక నిర్మాణాలకు ముందుకు పడని అడుగు

ప్రపంచ ప్రసిద్ధ క్షేత్రంగా రూపొందించాలని భావిస్తున్న బుద్ధవనంలో బౌద్ధ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, ఇందుకోసం సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌ను ఆనుకుని ఉన్న సుమారు వంద ఎకరాల వరకు భూమిని ఇవ్వాలని నిర్ణయించారు. బౌద్ధ ప్రత్యేకతలు, ఆయుర్వేదం, కళలు, సంస్కృతి తదితర అన్ని అంశాలను ఇక్కడ బోధించాలని, అందుకు అవసరమైన రీతిలో యూనివర్సిటీని ప్రపంచ బౌద్ధ సంస్థలతో కలిసి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటివరకు పలు దేశాలకు చెందిన బుద్ధిస్టులు ఇక్కడకు వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప యూనివర్సిటీ ఏర్పాటులో కదలిక రాలేదు. రాష్ట్ర ప్రభుత్వమే ఇందుకోసం ప్రత్యేకంగా చర్యలు చేపడితే తప్ప యూనివర్సిటీ ఏర్పాటుకు ముందడుగు పడదని స్పష్టమవుతోంది. అదేవిధంగా ఇక్కడ నిర్మించతలపెట్టిన ఆసుపత్రి, త్రీస్టార్ హోటల్ తదితర నిర్మాణాలకు కూడా ఇంకా ఎలాంటి ప్రతిపాదనలు సిద్ధం కాలేదు. ప్రధానంగా ఇక్కడ ప్రస్తుతం ఆరు కాటేజీలు మాత్రమే ఉండటంతో ఇక్కడకు వచ్చే పర్యాటకులకు ఉండటానికి సరైన వసతి సదుపాయాలు లేని పరిస్థితి కొనసాగుతోంది. ఇక్కడ త్రీస్టార్ హోటల్ నిర్మిస్తే బౌద్ధ పర్యాటకులకు అనువుగా ఉంటుందనే సూచనలు వస్తున్నాయి. ఇందుకోసం ఇక్కడ 15 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించారు. రామచంద్రమిషన్ తరుపున ఈ హోటల్ నిర్మించడానికి కసరత్తు జరిగినా కార్యాచరణ అమలులోకి రాలేదు. బుద్ధవనం ప్రాజెక్టు వద్ద ప్రధాన రోడ్డుకు ఆనుకుని 16 దుకాణాలతో రూ.1.60 కోట్లతో నిర్మిస్తోన్న దుకాణ సముదాయం కూడా అసంపూర్తిగానే నిలిచింది. కాంట్రాక్టర్‌కు బిల్లులు పెండింగ్ ఉండటంతో పనులు ఆగినట్లు చెబుతున్నారు. బుద్ధవనంలో పైన పేర్కొన్న కీలకమైన పనులకు ప్రభుత్వం చొరవ తీసుకుని నిధులతో పాటు, ఆయా సంస్థలు వచ్చేలా కృషి చేస్తే బుద్ధవనం ఏర్పాటు లక్ష్యం నెరవేరుతుందనే అభిప్రాయాన్ని పలువురు బుద్ధిస్టులు వ్యక్తం చేశారు.

ప్రశాంతతకు నెలవుగా బుద్ధవనం..

నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఆనుకుని 270 ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన బుద్ధవనం ప్రాజెక్టు ప్రశాంతతకు కేంద్రంగా మారనుంది. బుద్ధుని జననం నుంచి నిర్యాణం వరకు ప్రతీ ఘట్టాన్ని ఇక్కడ...

- మిగతా 6వ పేజీలో...

ఇతర దేశాలకు భూములు కేటాయించినా ..

బౌద్ధమతం అవలంబించే శ్రీలంక, టిబెట్, అమెరికా, నేపాల్ తదితర దేశాలకు ఇక్కడ అయిదేసి ఎకరాల చొప్పున భూమి కేటాయించారు. ఆయా దేశాల బౌద్ధ సంస్థలు, పర్యాటక సంస్థలు తమ దేశాల్లోని బౌద్ధం విశేషాలను, ప్రత్యేకతలను ప్రతిబింబించే నిర్మాణాలు చేపట్టడం ద్వారా ఈ క్షేత్రానికి అంతర్జాతీయ ప్రాధాన్యం వస్తుందని భావించారు. ఆయాదేశాల ప్రతినిధులు ఈ ప్రాంతాన్ని సందర్శించి సంతోషం వ్యక్తం చేసినా తమ తరుపున ఇక్కడ నిర్మాణాలేవీ ఇంతవరకు చేపట్టలేదు. ఇందుకోసం ఆయా సంస్థలు, దేశాల ప్రతినిధులను ఇక్కడికి రప్పించేందుకు అవసరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సి ఉంది. వారితో సంప్రదింపులు జరపాల్సి ఉందని ఈ ప్రక్రియను తక్షణం చేపట్టి ముందుకెళితేనే ఆయా దేశాల తరుపున ఇక్కడ నిర్మాణాలు చేపడతారని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాల్సి ఉందని చెబుతున్నారు.



నాగార్జునసాగర్‌లో డిజిటల్ మ్యూజియం కోసం ప్రతిపాదించిన స్థలం

నల్లగొండను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



జనరేటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): నల్లగొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతానని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మునిసిపాలిటీలో 15వ ఫైనాన్స్, మునిసిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.106.10 లక్షలతో కొనుగోలు చేసి ఏర్పాటు చేసిన జనరేటర్, జేసీబీ, ల్యాడర్‌ను, అదేవిధంగా పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ క్లినిక్‌కు సంబంధించి వెల్స్ ఫార్గో అందజేసిన రోబోటిక్ జట్టింగ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్య లేకుండా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మునిసిపాలిటీ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ మేడి రాములు, ఏఈ ప్రవీణ్‌భార్గవ్, నాయకులు సమద్, ఆలకుంట్ల మోహన్‌బాబు, కేసాని వేణుగోపాల్ రెడ్డి, గడిగ శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, అమీర్ పాల్గొన్నారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి

● జిల్లా పౌరసరఫరాల అధికారి హరీష్

కేతేపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): అకాలవర్షాలు కురిసే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి, కేతేపల్లి మండల ప్రత్యేక అధికారి జె.హరీష్ అన్నారు. కేతేపల్లి మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొత్తపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని ధాన్యం నిల్వలు, ఇప్పటి వరకు కొనుగోలు చేసి, రవాణా చేసిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో కొనుగోలు చేసి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. మిల్లుల నుంచి ట్రక్‌షీట్లు అందుబాటులోకి రాగానే బిల్లులు చేస్తే రైతుల ఖాతాల్లో డబ్బు జమ అవుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, ఎఫ్‌పీవో కేంద్రాల ద్వారా 5.07 మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం, 17,729 టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ధాన్యం విక్రయించిన రైతులకు రూ.903కోట్లు చెల్లించామని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఏవో బి.పురుషోత్తం, ఆర్ఐ రామచంద్రయ్య, నిర్వాహకులు ఉన్నారు.

ఆత్మహత్య పరిష్కారం కాదు

● బెటాలియన్ కమాండెంట్ వీరయ్య



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కమాండెంట్ వీరయ్య

నల్లగొండటౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): ఆత్మహత్య అనేది పరిష్కారం కాదని, ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందని 12వ బెటాలియన్ కమాండెంట్ కె.వీరయ్య అన్నారు. ఆత్మహత్యల నివారణపై అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లో తెలంగాణ పోలీస్‌శాఖ, ఆత్మహత్యల నివారణ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమస్య వచ్చినప్పుడు సమస్య గురించి బాధపడటం కన్నా సమస్యకి పరిష్కారాల గురించి ఆలోచించాలన్నారు. మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ అశోక్ పరికిపండ్ల మాట్లాడుతూ ఆత్మహత్యల వెనుక ఉన్న మానసిక, సామాజిక కారణాలు వాటికి పరిష్కార మార్గాలపై, ఇతర మానసిక నిపుణులు, సామాజిక కార్యకర్తలు మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, ఆత్మహత్యల నివారణ విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ జీవితం విలువైనదని గుర్తించేందుకు, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని అన్నారు. సమావేశంలో మానసిక వైద్య నిపుణులు, సామాజిక కార్యకర్తలు రామోజీరావు, శ్రీనివాసులు, సుజనారెడ్డి, శుభా, అసిస్టెంట్ కమాండెంట్ ఆంజనేయరెడ్డి, మెడికల్ ఆఫీసర్ షర్మిల దేవి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాదిగా నిరీక్షణ



వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గతేడాది వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో నీటి లభ్యత లేక చాలా ప్రాంతాల్లో పంటలు ఎండిపోగా.. కొందరు అసలు సాగే చేపట్టలేదు. ఈ ఏడాది అలాంటి ఇబ్బందులు రాకుండా రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటివరకు 14,300 దరఖాస్తులు విద్యుత్ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. అయితే వానాకాలం సీజన్ సమీపిస్తుండడంతో రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ టౌన్)

- విద్యుత్‌శాఖ వద్ద పెండింగ్‌లో 14,300 దరఖాస్తులు
- విద్యుత్ కనెక్షన్ కోసం రైతుల కష్టాలు
- గతేడాది జలాశయాల్లో నీరు లేక ఎండిన పంటలు
- సీజన్ సమీపిస్తుండడంతో రైతుల్లో మొదలైన ఆందోళన

వర్షాభావ పరిస్థితులతో గతేడాది రైతులు తీవ్రంగా నష్టపోయారు. జిల్లాలో సాగర్ ప్రాజెక్టు పై ఆధారపడి అధిక విస్తీర్ణం సాగవుతోంది. సాగర్ అడుగంటడంతో నీరు విడుదల చేయక రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురవక చెరువులు, కుంటలు కూడా నిండలేదు. ఈపరిస్థితుల్లో పంటలు నిలువునా ఎండిపోయాయి. కొంద రు రైతు లు నీటి విడుదల కోసం ఆందోళన చేపట్టినా ఫలితం లేదు. దీంతో ఈ ఏడాది ఎలాంటి పరిస్థితుల్లోనైనా సాగు చేయాలని సంకల్పించిన రైతులు విద్యుత్ మో టార్లు ఏర్పాటు చేస్తున్నారు. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లకోసం విద్యుత్ శాఖ వద్ద దరఖాస్తులు చేసుకుంటున్నారు.

వ్యవసాయ కనెక్షన్లకు పెరిగిన డిమాండ్

టీజీఎస్పీడీసీఎల్ నల్లగొండ సర్కిల్ పరిధిలో మొత్తం 8,09,414 విద్యుత్ కనెక్షన్లున్నాయి. ఇందులో 4,88,302 గృహవినియోగదారులు, 70,931 వాణిజ్య కనెక్షన్లు, 2,32,363 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. అయితే గత సంవత్సరం నుంచి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మరింత డిమాండ్ పెరిగింది. గత వానాకాలంలో 10వేల కనెక్షన్లు తీసుకున్నారు. నీరులేని పరిస్థితుల్లో పంటల సాగుకోసం బోర్లు, బావుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారు.

ప్రాధాన్య క్రమంలో సర్వీసులు విడుదల చేస్తున్నాం

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్న వారి లో అర్హులైన వారందరినీ గుర్తించి ప్రాధాన్య క్రమంలో కేటాయిస్తున్నాం. విద్యుత్ సరఫరాకు అనుకూలంగా ఉన్న కనెక్షన్లను వేగంగా పూర్తిచేస్తున్నాం. వానాకాలం పంటల సాగును దృష్టిలో పెట్టుకుని సాధ్యమైన మేరకు త్వరగా మంజూరు చేస్తున్నాం. అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర సామగ్రి సిద్ధంగా ఉంది. పెండింగ్‌లో ఉన్న కనెక్షన్లను త్వరగా పూర్తి చేసేలా దృష్టి సారిస్తున్నాం.

- వెంకటేశ్వర్లు, ఎస్ఈ, నల్లగొండ

అయితే ప్రస్తుత వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతుండడంతో కనెక్షన్లు ఇచ్చేందుకు విద్యుత్ శాఖ కూడా సిద్ధమవుతుంది.

కనెక్షన్ల కోసం తప్పని ఎదురుచూపులు

ఈవానాకాలంలో కూడా వర్షాలు కురుస్తాయో? లేదోననే అనుమానంతో చాలామంది రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఒకవైపు వ్యవసాయ సీజన్ ముంచుకొస్తున్నా, కొందరికి ఇంకా కనెక్షన్లు ఇవ్వలేదు. దీంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం ప్రాధాన్యతాక్రమంలో కనెక్షన్లు ఇస్తున్నామని చెబుతున్నారు. జిల్లాలో ఇంకా 14,300 విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. రైతులు కొంత నగదు చెల్లిస్తే మూడు స్తంభాలు, వైర్లు, కాసారం, ఇతర పరికరాలను సబ్సిడీపై ప్రభుత్వం అందజేస్తోంది. అయితే కనెక్షన్లు ఆలస్యం అవుతుండడంతో రైతుల్లో ఆందోళన..

- మిగతా 8వ పేజీలో...

శిక్షణను క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

● విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి ● కలెక్టర్ ఇలా త్రిపాఠి



జిల్లాకేంద్రంలో ఉపాధ్యాయుల శిక్షణను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): వృత్తి నైపుణ్యం మెరుగుపరిచేందుకు ఇస్తున్న శిక్షణను ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లాకేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి శనివారం ఆమె హాజరై మాట్లాడారు. శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు విడతల్లో ఈ నెలాఖరులోపు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. శిక్షణ పొందిన రీసోర్స్‌పర్సన్లు ఎంపిక చేసిన ప్రాంతంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఇంగ్లీషు, సోషల్ స్టడీస్ , బయోసైన్స్ , ఫిజికల్ సైన్స్, తెలుగు సబ్జెక్టులపై సెయింట్ ఆల్ఫోన్సెస్‌లో శిక్షణ నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, కోర్స్ డైరెక్టర్లు నల్లగొండ, నకిరేకల్, చిట్యాల ఎంఈవోలు అరుంధతి, నాగయ్య, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు సకాలంలో అందించాలి

రైతులకు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్ రైతు వేదికలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. విత్తనాల విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవద్దని, పారదర్శకత పాటించాలని సూచించారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు నాణ్యమైన విత్తనాలు అందించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. దుకాణాల ముందు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి విత్తనాలను అమ్మేవారిని ప్రోత్సహించవద్దని అన్నారు. విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించడం వల్ల శాస్త్రీయ పద్ధతిలో, పారదర్శకంగా రైతులు విత్తనాలు పొందేందుకు అవకాశం ఉం టుందని పేర్కొన్నారు. వ్యవసాయ, ఇరిగేషన్, అనుబంధ శాఖలు, డీలర్ల సహకారంతో ఈ వానాకాలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యాన్ని పండించిన రెండవ జిల్లాగా నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం వంద మంది విత్తన డీలర్లకు కలెక్టర్ యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.శ్రవణ్ కుమార్, కోరమండల్ ఎరువుల కంపెనీ సీజీఎం వెంకటేశ్వర్లు, విత్తన డీలర్ల సంఘం అధ్యక్షుడు జిల్లా నాగేశ్వరరావు, డీలర్లు రామ్మూర్తి, రవి, రాజేందర్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలి

● కలెక్టర్‌కు ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ వినతి

నల్లగొండటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ కోరారు. శనివారం కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఆమె ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం కోర్టు ఎదురుగా ఉన్న స్థలాన్ని కేటాయించాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, చలపతిరావు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, చిత్రంలో నల్లగొండ మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

మిర్యాలగూడ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

● మునిసిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా



మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం ఎదుట శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించాల్సిన ఉన్నతాధికారులు బాధ్యత మరచి వ్యవహరించడం సరికాదన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరికీ సేవలందించాల్సిన మునిసిపల్ అధికారులు పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ బంటు సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రక్షాళన పేరుతో పౌరసేవలకు ఆటంకం కలిగిస్తున్నారని, సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు. కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న టూటౌన్ పోలీసులు కార్యాలయ గేటు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు చిలుకూరి శ్యాం, సజ్జల నాగిరెడ్డి, బంటు గిరి, చిల్లంచర్ల అభి, నక్క రవిబాబు, పెదబోయిన వెంకటరమణ, మూల రాజిరెడ్డి, మోదాల అశోక్, బొట్టు సోములు, నక్క శ్రీను, నల్ల రమేష్, నాగరాజు, లక్ష్మారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

నల్లగొండ టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను ఈ నెల 22 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు రెండవ సంవత్సరం పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకొని పరీక్షలకు హాజరుకావాలని ఆయన కోరారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుంచి 6వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు డీఐఈవో పేర్కొన్నారు.

20న యువజన కాంగ్రెస్ సమావేశం

దేవరకొండ, మే 17(ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణంలో ఈనెల 20న నిర్వహించనున్న యువజన కాంగ్రెస్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ తెలిపారు. శనివారం దేవరకొండ ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్‌తో కలిసి ఆయన మాట్లాడారు.

తహసీల్దార్‌గా హేమలత



వేములపల్లి, మే 17(ఆంధ్రజ్యోతి): మండల తహసీల్దార్‌గా హేమలత శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పుష్పలత కలెక్టరేట్‌కు బదిలీ కావడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న హేమలత ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఉపాధి పనులు పారదర్శకంగా నిర్వహించాలి



ఓపెన్ ఫోరంలో మాట్లాడుతున్న ఉపాధి హామీ ఏపీడీ నవీన్

దేవరకొండ, మే 17(ఆంధ్రజ్యోతి) గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేపట్టాలని ఉపాధి హామీ అడిషనల్ పీడీ నవీన్ అన్నారు. మండలంలోని 39 గ్రామ పంచాయతీల్లో 2024-25 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ మండలంలో 2024-25 సంవత్సరానికి 1,023 పనులకు రూ.7,93,47,53 కోట్ల కూలీలకు అందజేసినట్లు తెలిపారు. రూ.10,79,565 నర్సరీ సామాగ్రికి అందజేసినట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో జరిగిన పనులపై రాత్రి వరకు కొన సాగింది. కార్యక్రమంలో క్లస్టర్ ఏపీడీ యామి, దేవరకొండ ఎంపీడీవో డానియెల్, ఏపీవో రామచంద్రం, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

దొంగతనాల నివారణకు చర్యలు : సీఐ


చింతపల్లి : గొడుకొండ్ల చెక్ పోస్టు వద్ద సిబ్బందికి సూచనలు ఇస్తున్న సీఐ

దేవరకొండ, మే 17(ఆంధ్రజ్యోతి): పట్టణ, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని దేవరకొండ సీఐ నర్సింహులు కోరారు. శనివారం దేవరకొండలో విలేకరులతో మాట్లాడారు. దొంగతనాల నివారణకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటికి తాళంవేసి ఊరెళ్లేవారు విలువైన వస్తువులు, నగదును ఇంట్లో పెట్టవద్దని చుట్టుపక్కలవారికి సమాచారం ఇవ్వాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు.

నిబంధనలు పాటించాలి

చింతపల్లి : సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారులు నిబంధనలు పాటించాలని సీఐ రాజు తెలిపారు. మండలంలోని గొడుకొండ్ల చెక్‌పోస్టు సమీపంలో శనివారం వాహనాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహన దారులు హెల్మెంట్ ధరించి, అనుమతి పత్రాలు దగ్గరు ఉంచుకొని ప్రయాణించాల్సిన అవసరం ఉందన్నారు.ఆయన వెంట చింతపల్లి ఎస్ఐ యాదయ్య, హెడ్‌కానిస్టేబుల్ ముత్తిలింగం, సిబ్బంది శ్రీనివాస్, యాదయ్య, పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలి

● దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి అనిత


దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి అనిత

దేవరకొండ, మే17(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మునిసిప్ కోర్టులో జూన్ 14న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత అన్నారు. శనివారం దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్, మునిసిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్, ఇతర కేసులు రాజీపడేలా చూడాలన్నారు. గ్రామాల్లో చిన్న, చిన్న విషయాలకు గొడవ పడి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడవద్దన్నారు. ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమమహేశ్వర్, కార్యదర్శి కర్నాటి సురేష్, న్యాయవాదులు ఇంద్రవరప్రసాద్‌రావు, రాములు, యాదయ్య, పుష్పలత, కృష్ణయ్య, ఏపీపీ సంతోష్‌కుమార్, సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

జల్లు కురిసె.. జనం మురిసె..

● మిర్యాలగూడ పట్టణంలో తేలికపాటి వర్షం


బస్టాండ్‌లోకి వెళ్లే దారిలో నిలిచిన వర్షపు నీరు

మిర్యాలగూడ టౌన్,మే 17, (ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలో శనివారం తెల్లవారుజామున తేలికపాటి వర్షం కురిసింది. మండుతున్న ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు కురిసిన చిరు జల్లులతో ఉపశమనం పొందారు. కాసింత కరెంటు కోత, అక్కడక్కడా బురద బాధ ఇబ్బంది పెట్టినా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలకు కమ్మిన మబ్బులు, వీచిన గాలులతో వారాంతంలో చల్లదనాన్ని ఆస్వాదించారు.

రేషన్ డీలర్ల ఎంపికకు అర్హత పరీక్ష నేడు

మిర్యాలగూడ టౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): రేషన్ డీలర్ల ఎంపికకు ఆదివారం అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తెలిపారు. డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 30 రేషన్ దుకాణాలకు డీలర్లను ఎంపిక చేసేందుకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే రాతపరీక్షకు 336 మంది అభ్యర్థులు హాజరు కానుండగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత


పోలీస్‌స్టేషన్‌కు తరలించిన ట్రాక్టర్

వేములపల్లి, మే 17(ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఉమ్మడి మండ వేము లపల్లి మండలం బొమ్మకల్, పాలేరువాగు నుంచి అనుమతులు లేకుండా సల్కునూరు గ్రామానికి చెందిన జెర్రిపోతుల పెదలింగయ్య ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా మైనింగ్ అధికారులు పట్టుకొని ట్రాక్టర్‌ను తమకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ట్రాక్టర్ యజమాని లింగయ్యతో పాటు డ్రైవర్ మహేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వేసవిలో ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి


మొల్కపట్నంలో ఆరోగ్య నియమాలను వివరిస్తున్న రమణారెడ్డి

వేములపల్లి, మే 17(ఆంధ్రజ్యోతి): ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు తగు జాగ్రత్త తీసుకోవాలని లేనిపక్షం లో వడదెబ్బకు గురై మృత్యువాత పడే ప్రమాదం లేకపోలేదని జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకుడు పాదూరి రమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మొల్కపట్నం గ్రామంలో శనివారం ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి పలు ఆరోగ్య అలవాట్లు విష యాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంట నూనెల వినియోగం ప్రతినెలా బాగా పెరుగుతుందని, మార్కెట్‌లో దొరికే నూనెల కంటే ద్వారా తీసిన వేరు శెనగ, నువ్వులు, కుసుమ, కొబ్బరినూనె వాడకాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు సత్యనారాయణరావు, ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్యమ్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

తుమ్మడం వాసికి అంబేడ్కర్ జాతీయ అవార్డు



అంబేడ్కర్ అవార్డు అందుకుంటున్న కిషోర్‌కుమార్

నిడమనూరు, మే 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన పల్లె కిషోర్‌కుమార్ అంబేడ్కర్ జాతీయ అవార్డు అందుకున్నారు. ప్రతి సంవత్సరం డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ కలిగి, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న వారిని గుర్తించి, అవార్డులను అందజేస్తున్నారు. రాష్ట్రం నుంచి 15 ఏళ్లుగా సంగీత కళాకారుడిగా, తెలుగు సాహిత్య రచయితగా విశేష సేవలందిస్తున్న పల్లె కిషోర్‌కుమార్‌ను గుర్తించి అంబేడ్కర్ జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. న్యూఢిల్లీలోని లోక కళామంచి ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జీఎస్టీ ముఖ్య కమిషనర్ రహమాన్, ఆర్గనైజింగ్ సభ్యులు చిన్నారావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కిషోర్‌కుమార్ ఆర్మ్‌డ్ రిజర్వులో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు.

మల్లేశ్వరి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సామాజిక వేత్త రాజు

మిర్యాలగూడ, మే 17 (ఆంధ్రజ్యోతి): ధర్మారపు మల్లేశ్వరి కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సామాజిక వేత్త డాక్టర్ జాడి రాజు అన్నారు. మిర్యాలగూడలోని జ్యోతిరావుపూలే భవన్‌లో శనివారం దళిత సంఘాల నేతలతో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిడమనూరు మండలం బొక్కమంతల పాడుకు చెందిన మల్లేశ్వరిని ప్రేమించి పెళ్లిచేసుకుంటానని మోసం చేసి ఆమె ఆత్మహత్యకు కారణమైన కేసులో నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి మూడు ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటిని మంజూరు చేయాలని కోరారు. ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మల్లేశ్వరి కుటుంబాన్ని పరామర్శించి నిందితులను అరెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని నేతలు ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో బీఎల్ఎఫ్ నాయకులు వస్కుల మట్టయ్య, మాలమహానాడు తాళ్లపల్లి రవి, డీఎస్పీ తలారి రాంబాబు, ఎమ్మార్పీఎస్ మచ్చ కొండల్, కేవీపీఎస్ పరశు రాములు, బీఎస్పీ పుట్టల దినేష్, తరి ఎల్లయ్య, కోడిరెక్క మల్లయ్య, పోతుగంటి కాశీ, పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్


కల్వలపాలెంలో వెంకటయ్య కుటుంబసభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.

మాడ్గులపల్లి, మే 17(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతకాయల వెంకమ్మ భర్త వెంకటయ్య, బొమ్మకంటి సైదమ్మ హైదరాబాద్‌లో అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శనివారం గ్రామానికి చేరుకొని మృతదేహాలను సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడి మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు రావు ఎల్లారెడ్డి, కృపయ్య, మునగాల రామచంద్రారెడ్డి, కొండేటి జలంధర్, సతీష్, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, పలువురు ఉన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

త్రిపురారం మే 17 (ఆంధ్రజ్యోతి): యువత మాదక ద్రవ్యాల బారిన పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచారం చేస్తున్నాడు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల జడ్పీహెచ్ఎస్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసి యువతకు, రైతులకు అవగాహన కల్పించారు .మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హనికరమని, డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు, సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలను పంచుతూ మైక్ పట్టుకొని విచిత్ర వేషధారణతో ప్రచారం చేస్తున్నారు. కార్యక్రమంలో యువకులు, రైతులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

మిర్యాలగూడ	
శ్రీనివాస	: సింగిల్
వెంకటేశ్వర	: మిషన్ ఇంపాసిబుల్
రాఘవ	: హిట్ 3
విట్రోస్	: హిట్ 3 , ఫైనల్ డిస్టినేషన్, బ్లడీనెస్, ఎలెవన్
దేవరకొండ	
మనోజ్	: మిషన్ ఇంపాసిబుల్, ఫైనల్ రాకింగ్
మైత్రి వెంకటేశ్వర	: యమదొంగ, ఫైనల్ డెస్‌టినేషన్ బ్లడ్ లైన్స్

గౌరికుంటతండాలో అస్తవ్యస్తంగా పారిశుధ్యం

● కాల్వల్లో పేరుకుపోయిన పూడిక ● కంపుకొడుతున్న కాలనీలు ● ఇబ్బందులు పడుతున్న స్థానికులు


ఇళ్ల మధ్య పేరుకుపోయిన మురుగునీరు



రోజుల తరబడి ట్రాక్టర్‌లో నిల్వ ఉంచిన చెత్త

(ఆంధ్రజ్యోతి-కొండమల్లేపల్లి)

మండలంలోని గౌరికుంటతండాలో పారిశుధ్యం నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. మురుగు కాల్వల్లో పూడిక తీయకపోవడంతో తండాల్లో మురుగునీరు ఎక్కడికక్కడే నిలుస్తోంది. దీంతో డ్రైనేజీ నుంచి దుర్వాసన రావడంతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సమస్యలు పట్టించుకునే వారేరీ

గ్రామాల్లో సర్పంచుల పాలన ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్న క్రమంలో రోజురోజుకు సమస్యలు పెరుగుతున్నాయి. అసలే వేసవి కావడంతో ఇంటి లోపల వేడిని తట్టుకోలేక రాత్రి ఆరుబయట నిద్రించేటప్పుడు దోమల బెడదతో పాటు దుర్వాసన భరించలేకపోతున్నామని తండావాసులు వాపోతున్నారు. అస్తవ్యస్తగా మారిన డ్రైనేజీ వ్యవస్థ ఇలాగే కొనసాగితే తండాలోని ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని తండావాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తండాలో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్యను పరిష్కరించాలి



డ్రైనేజీలో చెత్తా చెదారం పేరుకుపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడంతో పాటు రాత్రి సమయంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయింది.. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

-రమావత్ మాత్య, గౌరికుంటతండా

త్వరగా పూడిక తీయిస్తాం

గౌరికుంటతండాలోని మురుగుకాల్వల్లో పేరుకుపోయిన పూడికను త్వరలో తీయిస్తాం. నిధుల మంజూరు లేకపోవడంతో పారిశుధ్య పనులు చేపట్టలేదు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తా.

- గిరిజ, పంచాయతీ కార్యదర్శి

ఏడాదిగా నిరీక్షణ

(5వపేజీ తరువాయి)

వ్యక్తమవుతుంది. త్వరగావిద్యుత్ కనెక్షన్ కావాలనుకుంటే అదనంగా రూ.1 నుంచి రూ.20 వేలవరకు ఖర్చు పెట్టాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

వ్యవసాయ కనెక్షన్‌కు దరఖాస్తు చేయడమెలా?

వర్షాలు లేకపోవడం, ఉచిత విద్యుత్‌ను దృష్టిలో పెట్టుకుని బోర్లు, బావుల కింద పంటల సాగుకు రైతులు విద్యుత్ కనెక్షన్లు తీసుకుంటున్నారు. 5హెచ్‌పీ, 10 హెచ్‌పీ మోటార్లకు విద్యుత్ శాఖ కనెక్షన్లు మంజూరు చేస్తుంది. 5హెచ్‌పీ కనెక్షన్‌కు మీ సేవలో రైతు రూ.5,350 చెల్లించాలి. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, పాస్‌బుక్ జీరాక్స్, సర్వే నెంబర్, సెల్ నెంబర్లతో దరఖాస్తు చేసుకోవాలి. రెవెన్యూ శాఖ నుంచి ధ్రువీకరణపత్రం తీసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఒరిజినల్ పేపర్లను విద్యుత్ శాఖ సెక్షన్ కార్యాలయంలో సమర్పించాలి. దరఖాస్తు తీసుకున్న అనంతరం ఏఈ, లైన్ ఇన్‌స్పెక్టర్ ద్వారా సర్వే చేయిస్తారు. ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎస్టిమేషన్ తయారుచేసి అనంతరం మంజూరుకు అనుమతి లభిస్తుంది. నెలరోజుల వ్యవధిలో ఈ ప్రక్రియ పూర్తిచేసి రైతులకు కనెక్షన్ ఇవ్వాలి. ఈ విద్యుత్ కనెక్షన్లకు ప్రభుత్వం రైతులకు రూ.70వేలు సబ్సిడీ ఇస్తుంది.

రైళ్ల రాకపోకల వివరాలు

మిర్యాలగూడ మీదుగా.. గుంటూరు, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం వైపునకు..

నెం	ట్రైన్ నెం	రైలు పేరు	వచ్చేది	పోయేది	వారం
1.	07609	పూర్ణ- తిరుపతి స్పెషల్	00-13	00-15	గురువారం
2	17232	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్	01-29	01-30	ఆది/మంగళ
3	17222	లోకమాన్యతిలక్-విశాఖ ఎక్స్‌ప్రెస్	04-14	04-15	సోమ/శుక్ర
4	12806	జన్మభూమి సూపర్‌ఫాస్ట్	08-57	08-58	డైలీ
5	12756	భావ్‌నగర్ సూపర్‌ఫాస్ట్	09:30	09:31	ఆదివారం
6	07791	కాచిగూడ-నడికుడి	11:55	11:57	ఆదివారం మినహా
7	07046	సికింద్రాబాద్-డిబ్రూఘర్ స్పెషల్	13:05	13:06	సోమవారం
8	07638	శ్రీనగర్ - తిరుపతి	13:06	13:07	మంగళవారం
9	07699	నాగర్‌సోల్-బెజవాడ	13:10	13:11	ఆదివారం
10	17230	శబరి ఎక్స్‌ప్రెస్	14:22	14:23	డైలీ
11	17645	రేపల్లె ఎక్స్‌ప్రెస్	14:46	14:47	డైలీ
12	12704	ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్	17:54	17:55	డైలీ
13	12748	పల్నాడు ఎక్స్‌ప్రెస్	18:00	18:01	డైలీ
14	17016	విశాఖ ఎక్స్‌ప్రెస్	18:44	18:45	డైలీ
15	12604	చెన్నై సూపర్‌ఫాస్ట్	19:14	19:15	డైలీ
16	12734	నారాయణాద్రి సూపర్‌ఫాస్ట్	20:04	20:05	డైలీ
17	07446	లింగంపల్లి- కాకినాడస్పెషల్	20:54	20:55	మంగళ, గురు, శని
18	08580	సికింద్రాబాద్ - విశాఖ స్పెషల్	21:30	21:32	గురువారం
19	07509	హైదరాబాద్ - తిరుపతి స్పెషల్	22:02	22:03	గురువారం
20	07435	నాగర్‌కోల్ వీక్లి స్పెషల్	22:20	22:22	శుక్రవారం
21	07189	హెచ్‌సాహిబ్- ఈరోడ్ స్పెషల్	23:07	23:09	శుక్రవారం
22	08586	మహబూబ్‌నగర్-విశాఖపట్నం	23:10	23:12	బుధవారం
23	07165	హైదరాబాద్ - కటక్ స్పెషల్	23:10	23:12	గురువారం
24	67775	డెమో	23:40	---	డైలీ
25	07191	కాచిగూడ మధురై స్పెషల్	23:15	23:17	సోమవారం
26	07695	సికింద్రాబాద్-రామంతపురం స్పెషల్	23:20	23:21	బుధవారం
27	67777	డెమో	---	23:45	డైలీ

మిర్యాలగూడ మీదుగా.. నల్లగొండ, హైద్రాబాద్, సికింద్రాబాద్ వైపునకు..

నెం.	ట్రైన్ నెం	రైలు పేరు	వచ్చేది	పోయేది	వారం
1	07610	తిరుపతి- పూర్ణ స్పెషల్	01-20	01-21	బుధవారం
2	12603	చెన్నై సూపర్‌ఫాస్ట్	01:39	01:40	డైలీ
3	07192	మధురై- కాచిగూడ ఎక్స్‌ప్రెస్	01:45	01:47	గురువారం
4	07436	నాగర్‌సోల్ - కాచిగూడ వీక్లీ స్పెషల్	02:00	02:02	శుక్రవారం
5	12733	నారాయణాద్రి సూపర్‌ఫాస్ట్	02:43	02:45	డైలీ
6	08585	విశాఖ-మహబూబ్‌నగర్	02:45	02:47	బుధవారం
7	07632	నాగర్‌సోల్-హైదరాబాద్	02:45	02:47	సోమవారం
8	17015	విశాఖ ఎక్స్‌ప్రెస్	03:29	03:30	డైలీ
9	07445	కాకినాడ పోర్ట్-లింగంపల్లి ఎక్స్	03:39	03:40	మంగళ/గురు/శని
10	07510	తిరుపతి- హైదరాబాద్‌స్పెషల్	03:55	03:56	శనివారం
11	67778	డెమో	05:30	---	డైలీ
12	67776	డెమో	----	05:35	డైలీ
13	08579	విశాఖ-సికింద్రాబాద్	05:44	05:45	గురువారం
14	12703	ఫలక్‌నామా సూపర్‌ఫాస్ట్	06:51	06:52	డైలీ
15	07696	రామంతపురం-సికింద్రాబాద్	07:04	07:05	శనివారం
16	12747	పల్నాడు సూపర్‌ఫాస్ట్	07:40	07:41	డైలీ
17	17229	శబరి ఎక్స్‌ప్రెస్	08:32	08:33	డైలీ
18	17646	రేపల్లె ఎక్స్‌ప్రెస్	11:05	11:06	డైలీ
19	07047	డిబ్రూఘర్-సికింద్రాబాద్‌స్పెషల్	11:20	11:22	శనివారం
20	12755	భావ్‌నగర్ ఎక్స్‌ప్రెస్	11:32	11:33	గురువారం
21	12805	జన్మభూమి సూపర్‌ఫాస్ట్	15:10	15:11	డైలీ
22	17221	లోకమాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్	15:29	15:30	బుధ/శని
23	07166	కటక్- హైద్రాబాద్	15:30	15:32	గురువారం
24	07792	డెమో	16:50	16:52	ఆదివారం మినహా
25	17231	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్	16:59	17:00	శుక్ర/ఆది
26	07190	ఈరోడ్- నిడదవోలు	18:48	18:49	ఆదివారం
27	07698	బెజవాడ-నాగర్‌సోల్	19:24	19:25	శుక్రవారం




-(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడటౌన్)